మనం

వరంగల్ అర్బన్ | వరంగల్ రూరల్ | జనగామ | జయశంకర్ | మహబూబాబాద్

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16

ప్రదర్శనలు ప్రజల్లో...

చైతన్యం తేవాలి

స్పీకర్ మధుసూదనాచారి



కళాబృందాల ప్రచారరథ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ మధుసూధనాచారి

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మనంన్యూస్ః మరుగుదొడ్ల నిర్మాణాలపై కళాకారులు ఇచ్చే ప్రదర్శణలు ప్రజల్లో చైతన్నాన్ని తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. సింగరేణి క్లబ్ హౌజ్‌లో సోమవారంనాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాబృందాల ప్రచార రథాలనుఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడి నుండి వచ్చే నెల 10 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లోని ప్రతి గ్రామంలో కళాబృందాలు తమ ప్రదర్శనలను ఇవ్వాలని అన్నారు. ఆ ప్రదర్శనలు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకుని రావాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవటం, వాటిని వాడటంలో మన జిల్లా మిగతా జిల్లాలతో చాలా వెనుకబడి ఉందని , మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా మనం కూడా మారి బహిరంగ మల విసర్జన లేని జిల్లాగా మన జిల్లాను తీర్చి దిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం నిధులను ఎంతైనా అందిచేందుకు సిద్దంగా ఉందని అన్నారు. కళాకారులు తమ కళానైపుణ్యంను ఉపయోగించి ప్రజల ఆలోచనలో మార్పుతీసుకుని వచ్చి మరుగుదొడ్లు నిర్మించుకునేలా చేయాలని అన్నారు. సమాజంలో మార్పు అనేది కళాప్రదర్శనల ద్వారా వస్తుందని బహిరంగ మల విసర్జన అనే దురాచారాన్ని రూపు మాపుటకు అదరం కలసి పనిచేసి రానున్న రెండు మూడు నెలల్లో బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేద్దాం అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మురళి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా మన జిల్లాలో మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు ముందుగానే 12 వేల రూపాయలను ఆయా గ్రామాలకు పంపడం జరిగిందని అన్నారు. వారం రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణ పొందిన కళాబృందాలు మండలాలకు వెల్లి ఎంపీడీఓల ఆద్వర్యంలో కళాప్రదర్శనల ద్వారా ప్రజల్లో మార్పులు తేవాలని అన్నారు. కళాజాత బృందాలకు అవసరమైన వాహనాలు, దుస్తులు, అందించామని పల్లెసుద్దులు, జాతకం, పిట్టలదొర, అత్తాకోడల్ల సంవాదం తదితర కళారూపాలను ప్రదర్శనల్లో ఉంటాయని అన్నారు. ఈ కళాబృందాలకు కాటారంలోని వైటీసీ వారం రోజుల పాటు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమలో డీఆర్‌డీఓ చంద్రమౌళి, డీపీఆర్వో రవికుమార్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, ఓడీఎఫ్ అధికారులు సోమానాయక్, చంద్రశేకర్, నయీమున్నీసా, కళ్యాణ్, లతో పాటు జిల్లాలోని వివిద మండలాలకు చెందిన ఎంపీడీఓలు, కళాకారులు ఉన్నారు.

కష్టపడి అభివృద్ధి చెందాలి

భూపాలపల్లి కలెక్టర్ మురళి



భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మనంన్యూస్ః కూలీలుగా ఇంత కాలం పాటు పనిచేసిన మీరంతా యజమానులుగా మారారని కష్టపడి పంటలు పండించి అభివృద్ధి చెందాలని కలెక్టర్ మురళి సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మూడెకరాల వ్యవసాయభూమిని పొందిన లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనపురం మండలంలోని కొండాపూర్ గ్రామ ఎస్సిలకు ఎస్సీ కార్పోరేషన్ ద్వార మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. డ్రా పద్దతిలో 12 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్బంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మిగతా 2లో



ప్రజలకు మరింత చేరువకావాలి

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- మర్యాదపూర్వకంగా సీపీని కలసిన అధికారులు, సిబ్బంది
- కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన సీపీ సుధీర్‌బాబు

వరంగల్ టౌన్, జనవరి 1, మనంన్యూస్ః వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది నగర పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబును మర్యాదపూర్వకంగా కలుసు కుని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి నూతన ఆంగ్ల సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఈ సంద ర్భంగా సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ కమిషనరేట్ పరి ధిలో శాంతిభద్రతలను నియంత్రిస్తూ ప్రజలకు మరింత చేరువకావాలని, అధికారులు ప్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు నిర్ధేశించుకున్న మిగతా 2లో

ఎమ్మెల్యే ఎర్రబెల్లికి అభినందనలు తెలిపిన కొడకండ్ల జర్నలిస్టుల ఫోరం



కొడకండ్ల, జనవరి 1, మనంన్యూస్‌: మండలకేంద్రంలోని సోమవారం వివిధ కార్యక్రమాల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొనగా ఈ కార్యక్రమంలో కొడకండ్ల జర్నలిస్టుల ఫోరం నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల ఫోరానికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం మండల కన్వీనర్‌ జన్ను ఉపేందర్‌, జిలుకర కృష్ణకర్‌, కె.కొమురెల్లి, ఎం.నరేష్‌ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో పాడిగేదే మృతి



గుండాల,జనవరి 01,మనం న్యూస్‌: మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో గైగుళ్ళ లింగయ్య అనే రైతు పాడి గేదే కరెంటు షాక్‌తో సోమవారం మృతి చెందింది.సుమారుగా పాడి గేదే 60వేల విలువ ఉన్నట్లు బాధితుడు తెలిపాడు.

డబ్ల్యుడీఎఫ్ఎంఎ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

వరంగల్‌ టౌన్‌, జనవరి 1, మనంన్యూస్‌: వరంగల్‌ డిస్ట్రిక్ట్‌ ఫర్నీచర్స్‌ మర్చంట్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు సతీష్‌ ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్‌ నెల 3వ తేదీన నగరంలోని ఉమామహేశ్వర ఫర్నీచర్స్‌ దురదృష్టవశాత్తు అగ్నిప్రమాదానికి గురైందని తెలిపారు.

ఈ సందర్భంగా వరంగల్‌ డిస్ట్రిక్ట్‌ ఫర్నీచర్స్‌ మర్చంట్స్‌ అసోసియేషన్‌ సభ్యుడైన కె.శ్రీనివాస్‌కు అసోసియేషన్‌ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సభ్యులందరు తమవంతు ఆర్థిక సహాయం అందించారు. ఆ మొత్తం 61వేల రూపాయలను వారికి అందించారు. ఈ సమావేశంలో కార్యదర్శి డి.వేణుగోపాల్‌, కోశాధికారి బి.శ్రీమాత్‌, బి.పాండురంగం, జి.వంశీ, పి.రాజ్‌కుమార్‌, శ్రీకృష్ణ, ఎం.రమేష్‌, పురేందర్‌, భిక్షపతి, శ్రీనివాస్‌, సంపత్‌ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మరింత చేరువకావాలి

మొదటిపేజీ తరువాయి

లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేసి వరంగల్‌ పోలీస్‌ కమిషనరేట్‌కు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో సెంట్రల్‌, ఈస్ట్‌, వెస్ట్‌ జోన్ల డిసిపిలు వెంకటిరెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, అదనపు డిసిపిలు పూజ, మురళీధర్‌తోపాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్సైలు, సబ్‌ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సీపీ



ఆదివారం అర్థరాత్రి 12గంటల అనంతరం వరంగల్‌ పోలీస్‌ కమిషనర్‌ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు ప్రజలతో కలసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్‌ కమిషనర్‌ పోలీసు అధికారులతో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం సెంటర్‌, మండిబజార్‌, కెఎంసి, వరంగల్‌ చౌరస్తా, హన్మకొండ చౌరస్తా సెంటర్లలో స్థానిక పోలీస్‌స్టేషన్‌ అధికారులు ఏర్పాటు చేసిన కేక్‌లను సిపి సుధీర్‌బాబు కట్‌ చేయడంతోపాటు స్థానిక ప్రజలకు కేక్‌లను అందజేశారు. చిన్నారులు, పోలీసు అధికారులు, సిబ్బందికి కేక్‌లను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో సెంట్రల్‌, ఈస్ట్‌జోన్ల డిసిపిలు వెంకటిరెడ్డి, వెంకటేశ్వర్లు, అదనపు డిసిపి మురళీధర్‌తోపాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కేయులో 47వ రోజు పార్ట్‌టైం అధ్యాపకుల దీక్షలు

కెయు క్యాంపస్‌, జనవరి 1, మనంన్యూస్‌: కాకతీయ యూనివర్సిటీలో పార్ట్‌టైం అధ్యాపకులు చేస్తున్న దీక్షలు సోమవారానికి 47వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు పబ్లిక్‌ అడ్మినిస్ట్రేషన్‌ విభాగం ప్రొఫెసర్‌ ఎన్‌.నరసింహారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాపకులను వేరుచేసి చూడటం తగదన్నారు. వారు కూడా అన్ని అర్హతలతో పార్ట్‌టైం అధ్యాపకులుగా కొనసాగుతున్నారని తెలిపారు. తోటి అధ్యాపకుల సమస్యల పట్ల పట్టించుకోవడం పట్టి పట్టనట్లు ఉండటం అధ్యాపక వృత్తిలో ఉంటూ వృత్తికి ద్రోహం చేయడమేనని అన్నారు. పార్ట్‌టైం అధ్యాపకులు ఇలా రోడ్లపైకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇంతకు ముందు ఉన్న విసిలు కాంట్రాక్ట్‌గా ఉన్న అధ్యాపకులను అప్‌ గ్రేడ్‌ చేశారని గుర్తుచేశారు. ఫుల్‌ వర్క్‌ లోడ్‌ ఉన్న వారిని వెంటనే కాంట్రాక్ట్‌గా అప్‌ గ్రేడ్‌ చేసి రిమ్యూనరేషన్‌ కూడా సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని కోరారు. కెయులో ఇబ్బందికర వాతావరణం నెలకొనక ముందే పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. అనంతరం అసోసియేషన్‌ బాధ్యులు మాట్లాడుతూ మొత్తంగా 140 కంటే ఎక్కువ పార్ట్‌టైం అధ్యాపకులు లేరని, కానీ అధికారులు 220మంది ఉన్నారని ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని కెయు పార్ట్‌టైం అధ్యాపకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాణి, రాజేంద్రప్రసాద్‌, సదానందం, తిరుపతి, వర్క్‌ ప్రెసిడెంట్‌ కిరణ్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని గొర్రెలు మృతి

మరిపెడ,మనంన్యూస్‌: మండలంలోని ఎడ్జెర్ల శివారు లచ్చిరాంతండా వద్ద గుర్తు తెలియని కారు గొర్రెలమందపై కి దూసుకెళ్ళిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పక్కన ఉన్న గొర్రెల మందపైకి గుర్తు తెలియని కారు దూసుకువచ్చిబీభత్సం సృష్టించింది.దీంతో 20 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. సంఘటన స్థలం నుండి రాత్రిపూట కావటంతో కారుతో పాటు నిందితులు పరారయ్యారు.

ప్రెస్‌ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుక



పరకాల , జనవరి 01, మనంన్యూస్‌ : పట్టణంలోని ప్రెస్‌ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం కేక్‌ కట్‌చేసి జర్నలిస్టుల ఆధ్వర్యంలో సంబరాలను జరిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నాయకులు ముక్కెర రమేష్‌ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌ భవనంతోపాటు జర్నలిస్టుల సోదరులకు ప్రభుత్వం అర్హత కలిగిన వారందరికి ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించేలా చొరవచూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్‌, బాబ్జీ, రమేష్‌బాబు, రాజ్‌కుమార్‌, తిరుపతి, శ్రావణ్‌, రాజేష్‌, జితేందర్‌, రాజేందర్‌, విజేందర్‌, వేణుగోపాల్‌ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు



నెల్లికుదురు, జనవరి01, మనంన్యూస్‌: ఆంగ్ల సంవత్సరం 2017 కు డిసెంబర్‌31 ఆదివారం అర్ధరాత్రి వరకు వీడ్కోలు పలికినఅనంతరం ప్రజలు 2018 నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మెలుకవతో ఉండి హ్యాపీ న్యూఇయర్‌అంటు ఒక్కరికి ఒక్కరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ పలకరించుకున్నారు. ముఖ్యంగా యువకులు కేరింతలు కొడుతూ న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు.పోలీస్‌శాఖ ఇచ్చిన ఆదేశాలతో మద్యం సేవించి బైక్‌ నడపడం తగ్గిపోయింది,దీంతో ప్రమాదాలు జరుగక పోవడంతోప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొంత సంవత్సరం ఆరంభం రోజైన సోమవారం వేకువ జామునే మహిళలు తలంటు స్నానాలు ఆచరించి వాకిళ్ళ ముందు కళ్ళాపు చల్లి వివిధ రకాల రంగులతో అందమైన ముగ్గులు వేసి హ్యాపీ న్యూయార్‌ అంటూ స్వాగతం పలికారు.దీంతో ఆయా గ్రామాలలో పండుగ వతావరణం నెలకొంది. విద్యార్థులు, నూతన దంపతులు,యువతి యువకులు తమ ఇష్టమైన దేవతలఆలయాలు దర్శించుకోవడానికి వెళ్ళడంతో కిక్కిరిసి పోయాయి,కొంత సంవత్సరం వేళ అనుకున్న కోరికలు నేరవేరాలని ప్రత్యేక పూజలునిర్వహించి వేడుకోవడం సర్వత్రా కనిపించింది.

కష్టపడి అభివృద్ధి చెందాలి

మొదటిపేజీ తరువాయి

3 ఎకరాల భూమికి యజమానులు కావటం సాదారణమైన విషయం కాదని అన్నారు. నిరుపేదమైన మీరు ప్రభుత్వం అందిస్తున్న భూమిలో వ్యవసాయాన్ని కష్టపడి చేసి అభివృద్ధి పథంలోకి రావాలని ఆయన సూచించారు. గతంలో ఈ భూముల్లోనే కూలీలుగా పనిచేసిన మీరు ఆ భూమికి యజమానులైనారని గుర్తుచేస్తు నిరుపేదలు పంటలు పండించి అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం దళితులకు మూడెకరాల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకుందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని మీరు అభివృద్ధి చెంది చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్‌ ఇడి రామయ్య, సెక్కన్‌ అసిస్టెంట్‌ వెంకటరెడ్డితో పాటు గ్రామానికి చెందిన లబ్దిదారులు పాల్గొన్నారు.

జనగామ

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

జఫర్‌గడ్, జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సరం రోజున మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకుల బృందం సోమవారం ఎమ్మెల్యే రాజయ్యను హన్మకొండలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్యకు పలువురు నాయకులు పుష్ప గుచ్ఛాలను అందచేసి విషెష్ చెప్పారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు కొత్త సంవత్సరంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేందుకు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపిపి గుజ్జరి స్వరూప, మండల పార్టీ అధ్యక్షుడు కొడారి కనుకయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, నాయకులు గుజ్జరి రాజు, మంచాల ఎల్లయ్య, స్వామినాయక్, గాదెపాక అయోధ్య, ఎడ్ల వెంకటస్వామి, పి జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సభ

జఫర్‌గడ్, జనవరి 1, మనం న్యూస్ : నేడు (మంగళవారం) మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొడిశాల రవీందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనులపై సమీక్షతో పాటుగా పలు నూతన అభివృద్ధి పనులకు తీర్మానాలను చేయనున్నట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, ఎంపిటీసి సభ్యులు సభకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

టీమాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

జఫర్‌గడ్, జనవరి 1, మనం న్యూస్ : తెలంగాణా ప్రజా సంఘాల ఐక్యవేదిక (టిమాస్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కేక్ కట్‌చేసి సంబురాలను జరుపుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసుకుని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాపర్తి సోమయ్య, కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, ముజీబ్, ఇక్బాల్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర సుపరిపాలనా కన్వీనర్‌గా లింగస్వామి

జఫర్‌గడ్, జనవరి 1, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా సుపరిపాలనా కన్వీనర్‌గా జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన గద్దం లింగస్వామి నియమితులైనారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవిఎల్ఎన్ రెడ్డి సోమవారం నియామకపు ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా సుపరిపాలన జిల్లా అధ్యక్షునిగా నియమితులైన లింగస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కేవిఎల్ఎన్ రెడ్డికి , జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవిని ఇచ్చినందుకు భాజపా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.


టియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గంలో జఫర్‌గడ్‌కు సముచిత స్థానం

జఫర్‌గడ్, జనవరి 1, మనం న్యూస్ : ఇటీవలే జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణా స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయు) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలలో జఫర్‌గడ్‌మండలానికి సముచిత స్థానం లభించింది. జిల్లా ఉపాధ్యక్షునిగా జ్యోతి రవి (సాక్షి), సహాయ కార్యదర్శిగా బోనగిరి శ్రావణ్ (ఆంధ్రభూమి), జిల్లా కార్యవర్గ సభ్యులుగా టి గిరి ప్రసాద్ (మనం)లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకుగాను సహకరించిన మండల విలేకరులకు, జిల్లా నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బచ్చన్నపేట, జనవరి 1, మనం న్యూస్: మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఎక్కడా, ఎలాంటి అవరోధాలు లేకుండా ఘనంగా జరుపుకున్నారని స్థానిక ఎస్సై భరత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విధినిర్వహణలోనే తాము కూడ పోలీస్ బృందంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికామన్నారు. ఎస్సైతో పాటు ఏఎస్సై మల్లేశం,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న,సంపత్,రజాక్,మోహన్‌రావు,మారుతీ,రాజు,రాజిరెడ్డి,హోంగార్డు బాల్‌నర్సయ్యలు ఉన్నారు.

సోమవారం మండల ప్రజలు గత సంవత్సర స్మృతులను నెమరు వేసేకొని నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. సోమవారం మండల ప్రజలు భక్తి శ్రద్ధల తో దేవాలయాలకు సకుటుంబ సమేతంగా వెళ్లి ఈ నూతన సంవత్సరం అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో గడవాలని పూజలు జరుపి అందరూ బాగుండాలని కోరుకున్నారు.



దళిత యువకులపై దాడి చేసిన వారిని శిక్షించాలి : కేవీపీఎస్



బచ్చన్నపేట, జనవరి1,మనం న్యూస్: కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో దళిత యువకులను కులం పేరుతో దూషించడమే కాకుండా, దాడిచేసి గాయపరిచిన డీసీసీబీ చైర్మన్ చిట్ల ఉపేందర్ రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష పోరాట సంఘం(కేవీపీఎస్)జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల అశోక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు, కులదురహంకార హత్యలు కొనసాగుతున్నాయని అన్నారు. పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యం వల్లనే ఈ దాడులు జరుగుతున్నాయని, స్వరాష్ట్ర పాలనలో దళిత సామాజిక వర్గాలకు రక్షణ కరువైందని అన్నారు. వెలికట్ట గ్రామంలో దళిత యువకులపై దాడి చేసిన ఉపేందర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని లేకుంటే దళితులందరిని ఏకంచేసి ఉద్యమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో కంత్రి ఐలయ్య, రామగళ్ల బాబు, తమ్మిడి మహేష్, సవాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి పల్లిలో ''ప్రజాస్పందన'' కళా ప్రదర్శన

బచ్చన్నపేట, జనవరి 1, మనం న్యూస్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారిచే సోమవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా స్పందన కళా ప్రదర్శనను సర్పంచి గొల్లపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కళా ప్రదర్శనలో భాగంగా గ్రామ ప్రజలకు మరుగుదొడ్లు నిర్మాణాల గురించి, వాటర్‌షెడ్ పథకాల గురించి, వృధాగా వెళ్తున్న నీటిని నిల్వచేసే విధానాల గురించి మరియు పరిసరాల పరిశుభ్రతలు, స్వచ్ఛతల గురించి ఒగ్గు కథా మరియు పల్లె సుద్దులు, నాటకాల రూపంలో ప్రజలకు అర్ధంపట్టే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీను, నర్సింహులు, కనకయ్య, భాస్కర్, సిద్దులు,గౌరవ సలహాదారులు రాపెల్లి శాంతయ్య, ఫీల్డు అసిస్టెంటు కనకయ్య, రాజు, సయ్యద్, గోరెమియా, అబ్దుల్లా మరియు వీక్షణలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక



గుండాల,జనవరి 01,మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు దీటి సుబ్రమణ్యం టీఆర్ఎస్ నుండి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బబ్బూరి సుధాకర్,డీసీసీబీ డైరెక్టర్ దుంపల శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి,రాజు,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీయుడబ్ల్యూజే జనగామ కమిటీలో గుండాల విలేకరులకు చోటు

గుండాల,జనవరి 01,మనం న్యూస్: ఐజేయు అనుబంధ సంస్థ టీయుడబ్ల్యూజే జర్నలిస్టు సంఘ ఎన్నికల్లో గుండాల మండలానికి చెందిన సాక్షి విలేఖరి సిరిపురం రాములు జిల్లా ఉపాధ్యక్షులుగా,మనతెలంగాణ విలేఖరి ఆవుల సురేందర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా,ఆంధ్రభూమి విలేఖరి బజ్జూరి నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని విలేఖరుల సమస్యలను పరిష్కరించాడానికి తమ వంతు కృషి చేస్తామనీ తెలిపారు.







వరంగల్ గ్రామీణం

ఈ పాస్ మిషన్ ప్రారంభించిన ఎంపీపీ



నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నర్సంపేట డివిజన్‌లోని చెన్నారావుపేట మండలంలో రైతులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పాస్ మిషన్‌ను సోమవారం ఎంపిపి జక్క అశోక్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ పాస్ ద్వారానే రైతులు ఎరువులను తీసుకోవడం జరుగుతుందని, దీనికి ప్రతి ఎరువుల దుకాణాదారులకు ఈ యంత్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ పాస్ ద్వారానే ఎరువులను రైతులకు అమ్మాలని లేని పక్షంలో ఎరువుల దుకాణదారు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పాస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు వారి వేలిముద్ర , ఆధార్‌కార్డు ద్వారా మాత్రమేకొనుగో లు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చెన్నారావుపేట జెడ్పిటీసీ జన్నుల రాంరెడ్డి, సోసైటి చైర్మన్ రాధారపు సాంబరెడ్డి సర్పంచు హంస విజయరామరాజు, ఎంపిటిపి కుమారస్వామి, ఎంఎవో మడూరి హరిప్రసాద్, రైతులు సమ్మయ్య, ఎఇవో రాజు, కర్యాదర్శి రవి, కట్టారెడ్డి, సలీమ్, ప్రవీన్ పాల్గొన్నారు.

రెడ్డిపేద విద్యార్థుల కోసం విద్యానిధి ఏర్పాటు



రెడ్డిసంఘం డైరీ విష్కరణ

నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నర్సంపేట రెడ్డి ప రపతి సంఘం, సంక్షేమసంఘం డైరీని, క్యాలెండర్‌లను సోమవారం రెడ్డి పంక్షన్ హాల్‌లో అవిష్కరించారు. ఈసందర్భంగా రెడ్డి పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం గౌరవ అద్యక్షుడు డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి విద్యార్థుల కోరకు శాశ్వత విద్యానిధిని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెడ్డి సమాజిక వర్గానికి చెందిన పేదలకు సంక్షేమపథకాలు అందించాలని, ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంఘం నాయకులు గోపు జయపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈకర్యాక్రమంలో ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కందిగోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా లయన్స్‌క్లబ్

నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నిరుపేదలకు లయన్స్‌క్లబ్ అండగా ఉంటుందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. భరత్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం 150 మంది వృద్దులకు వికలాంగులకు స్వీపర్లకు బ్లాంకెట్,పంపిణి చేసినట్లు తెలిపారు. నిరుద్యోగులకు ఆదుకోవడానికి కోసం లయన్స్ స్కీల్ ప్రో కంప్యూటర్ సెంటర్ ప్రారంబించామని, నిరతరం షుగర్‌కు ఉచితంగా పరీక్షలు,ఉచితంగా కన్సల్టేషన్, డయాబెటిక్ సెంటర్ ఏర్పాటు, దత్తత పాఠశాల మదర్సాలో బ్లాంకెట్స్, ఆటవస్తువల పంపిణీ,దత్తత గ్రామమైన ఇప్పల్‌తండాలో మేడికల్ సెంటర్ ఏర్పాటు , బాలల సంరక్షణ కోసం హైఅలర్ట్,రక్షణ వలయం పోస్టర్ అవిష్కరణ, పోలీసుస్టేషన్ స్త్రీలకు వ్యక్తివం వికాసం మీద కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నాయకులు సిహెచ్ ప్రసాద్, వి. శ్రీనువాస్, బాస్కర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, సివిల్‌సప్లై ఛైర్మన్లను కలిసిన యంపీడీఓ

దుగ్గొండి, జనవరి 1, మనం న్యూస్ : గ్రూఫ్ 1 నుండి నూతన ఎంపిడివోగా తొలిసారిగా దుగ్గొండి మండలంలో విధులను చేపట్టిన గుంటి. పల్లవి తను ఎంపిడివొ బాధ్యతలను నూతనంగా చేపట్టిన సందర్భంగా అందులో 2018 నూతన సంవత్సరం కలిసోచ్చిన సందర్భంగా సోమవారం పల్లవి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి.మాధవరెడ్డిని, రాష్ట్ర సివిల్ సప్లైచైర్మన్ పెద్ది.సుధర్శన్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరవేడుకలను తెలియపరుస్తూ వారిద్దరికి పూలగుత్తిని అందించింది.దీంతో వారివారి ఉన్న ప్రదేశాల్లో దొంతి,పెద్ది లిద్దరు ఆమెతో కలిసి కొంత సమయాన్ని వెచ్చించి ఆమెతో మాటా మంచి మాట్లాడుకున్నారు. మండల ప్రజలకు న్యాయబద్దంగా అభివృద్ధి ఫలాలను అందించి మంచిపేరు ప్రఖ్యాలను పొందాలన్నారు. అనుభవగ్నుడైన సూపరెండెంట్ యల్.భాస్కర్ సూచనలను కొంత మేరకు పరిగనలోకి తీసుకొని ప్రజలకు సేవలనందించమని ఆమెకు వారు తెలిపారు.వీరితోపాటుగా ఇవొపి ఆర్డి యండి.ఖాజామైనోధీన్ ఉన్నారు.





బీజేపీలో చేరిన ఆయాపార్టీల యువకులు



దుగ్గొండి, జనవరి 1, మనం న్యూస్ : కేంద్రప్రభుత్వమైన బిజెపి ప్రధాన మంత్రి నరేంద్ర మోధి ప్రవేవ పెడుతున్న పథకాలకు ఆకర్షితులై ఆయాపార్టీలకు చెందిన కొందరు యువకులు బిజెపి పార్టీలో చేరారు.ఈసందర్భంగా సోమవారం మండలంలోని గిర్నిబావిలో బిజెపి జిల్లా కార్యధర్శి బుస్సాని.రమేష్,మండల అధ్యక్షుడు సుభాష్ నేతృత్వంలో చేరికలను నిర్వహించగా బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షడు ఎడ్ల.అశోక్‌రెడ్డి ముఖ్యాథిదిగా విచ్చేసి అట్టి యువకులకు బిజెపి కండువాలను కప్పి బిజెపి పార్టీలో వారికి చోటు కల్పించారు. అడ్విరంగాపురం గ్రామానికి చెందిన ఆవుల.అమర్,రేబల్లె గ్రామానికి చెందిన పిక్కె సుభాష్‌లు వున్నారు. మాతోపాటుగా మరికొంత మంది యువకులు చేరబోతున్నారని వారుతులిపారు. ఈకార్యక్రమంలో గడ్డం.ఆంజనేయులు, మహ్మద్ సాధీక్, అమ్మ కుమారస్వామి,లింగన్న, నవీణ్, రాజు పాల్గొన్నారు.

పద్మశాలి వంశ వృక్ష క్యాలెండర్ ఆవిష్కరణ



పరకాల, జనవరి 1, మనంన్యూస్ : పద్మశాలి వంశ వృక్ష క్యాలెండర్‌ను సోమవారం పద్మశాలి ట్రస్ట్ భవన్‌లో పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వర్‌ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యలతో సుఖసంతోషాలతో ఉండాలని గత సంవత్సరంలో పోపా ట్రస్ట్ ద్వారా చేసిన సేవలను ఈ సంవత్సరంలో అంతకంటే రెట్టింపులో చేపట్టాలని అన్నారు. అనంతరం పద్మశాలి ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు క్యాలెంబర్‌ను ఆవిష్కరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దేవేందర్ సంతోష్, పోపా ట్రస్ట్ సభ్యులు రాచర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ కాశయ్య, అశోక్, దాయకర్ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు బాసాని సుధ, పల్నాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

వరంగల్ టౌన్, జనవరి 1, మనంన్యూస్ః నగరంలోని పోచమ్మమైదాన్ సెంటర్‌లో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు, నగర కార్యదర్శి జూలూరి సుబాష్‌గౌడ్, గోరంట్ల రాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు పోశాల పద్మగౌడ్, తక్కళ్లపల్లి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మేడకట్ల సారంగపాణి, ప్రవీణ్, కరాటే ప్రభాకర్, సకినాల రజనీకాంత్, కక్కెర్ల ప్రభాకర్‌గౌడ్, చిప్ప వెంకటేశ్వర్లు, రామా యాదగిరి, పెండ్లి లింగమూర్తి, ఈదయతుల్ల, అఫ్జల్, సదానందం పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పరకాల టౌన్ , జనవరి 01, మనంన్యూస్ : పట్టణంలోని నగరపంచాయితీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వార్డు కౌన్సిలర్లు, నాయకులు సోమవారం కార్యాలయ ఆవరణం ముందు కేక కట్ చేసి ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రభుత్వం నగరపంచాయితీకి బడ్జెట్‌ను కేటాయించి పట్టణం అభివృద్ధి చెందేలా పనులు వేగవంతం జరగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సంతోష్, వేణు, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, పాడి భగవాన్‌రెడ్డి, సమ్మయ్య , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ఖానాపూర్, జనవరి 1, మనంన్యూస్ః మండలకేంద్రంలోని హనుమాన్ బస్టాండ్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్త ఎస్.కె. జలీల్ పాన్‌షాప్‌ను నూతన సంవత్సరం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.

భగత్‌సింగ్ కమిటీ ఎన్నిక



దేవేందర్‌రావు

ఖానాపూర్, జనవరి 1, మనం న్యూస్ః మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భగత్‌సింగ్ కమిటీ నూతన అధ్యక్షుడిగా కొలువురి దేవేందర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా కర్రె రమేష్, కార్యదర్శిగా కొనకటి కరుణాకర్, కన్వీనర్‌గా కొడిమల్ల యాకస్వామి, కోశాధికారిగా కష్టాల వెంకటేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా కొడిమల్ల సురేష్, కొనకాల ఎల్లయ్య, పెద్ది కుమారస్వామి, తక్కళ్లపల్లి కరుణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎరువుల విక్రయంలో ఈపాస్ యంత్రాలను ఉపయోగించాలి

శాయంపేట, జనవరి 1, మనంన్యూస్ః రైతులు ఎరువులు కొనుగోలు చేసే క్రమంలో తప్పనిసరిగా ఎరువుల డీలర్లు ఈపాస్ యంత్రాన్ని ఉపయోగించాలని వ్యవసాయ అధికారి బైరి మాధవి అన్నారు. ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తమ వెంట ఆధార్‌కార్డులను తీసుకువచ్చి ఎరువుల డీలర్లకు సహకరించాలని కోరారు.



ప్రగతి బాటపట్టిన పెద్ది శ్రేణులు

- కుటీరపరిశ్రమలపై ఆధారపడాలి...

- పల్లె ప్రగతి వరాలజల్లు కురిపించిన పెద్ది

దుగ్గొండి, జనవరి 1, మనం న్యూస్ : గ్రామీణ ప్రజల సమస్యలను లోతుగా తెలుసుకుని వారికి కావలసిన సకల సౌకర్యాలను కల్పించడానికని పకడ్బందీ వ్యూహంతో రాష్ట్రసివిల్ సప్లైచైర్మన్ పెద్ది. సుధర్శన్‌రెడ్డి పల్లెప్రగతి బాటపట్టి గ్రామాలాభివృద్దికి వరాల జల్లులు కురిపిస్తున్నారు.దీంతో టిఆర్‌యస్ పెద్ది శ్రేణుల్లో మరింత ఉల్లాసభరితమైన ఊపులో బంగారుతెలంగాణకై ప్రగతి బాటలను చక్కబెడుతున్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేటగ్రామంలో పల్లె ప్రగతి బాట సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌డిఎఫ్ నిదులకింద తిమ్మంపేట గ్రామానికి రూ.40 లక్షలు, నారాయణ తండాకి రూ.10 లక్షలు అభివృద్దికై మంజూరు చేస్తానన్నారు. ఈ అభివృద్దికి కేటాయించిన ఎస్‌డిఎఫ్ నిధిని 3నెలల్లో వినియేగించుకోవాలన్నారు. కుటీరపరిశ్రమలపై ఆధారపడ్డప్పుడే కుటుంబాలు


పల్లె ప్రగతిలో మాట్లాడుతున్న పెద్ది

ఆర్ధికంగా భలపడతాయని మహిళలకు అవగాహన పరిచారు. నారాయణతండాకు బంజారాభవణ్ రూ.5 లక్షల వ్యయంతో నిర్మింపజేపిస్తానన్నారు. మహిళా బిల్డింగ్‌కు రూ.7లక్షలతో తిమ్మంపేట మహిళలకు సాంక్షన్‌చేపిస్తానన్నారు. రైతుల కోసం 24 గంటల నిరంతర విధ్యుత్ సరపరాని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపిస్తున్నారన్నారు. కెసిఆర్ 4 లక్షల మందికి కళ్యాణలక్ష్మిని పంపిణీచేసారన్నారు. ఇప్పటికే తిమ్మంపేట గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరి చేయించానని పెద్ది అన్నారు.ఏదిఏమైనా పెద్ది


కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేఖం చేస్తునప్న పెద్ది

గ్రామల్లో పెద్దమొత్తంగా వరాల జల్లులను కురిపిస్తు ౦డడంపట్ల ప్రజలు ఎంతయితే సంతోశాన్ని వ్యక్తం చేస్తున్నారో అంతేవిదంగా ఆ వరాల జల్లులు తొందరగా అమలు జరిగితీరాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కారక్రమంలో టిఆర్‌యస్ మండలపార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనువాస్, సీనియర్ ముఖ్యనాయకులు పొన్నం.మొగిళి, యంపిపి కె.సుశీల, సాంబలక్ష్మీ, జెడ్‌పిటిసి ఎస్.రజిత, ఎన్ఆర్ఐ సెల్ శానబోయిన రాజ్‌కుమార్, మోడం.కోటి, మోడంవిధ్యాసాగర్, ముదురకోల.క్రిష్ణ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ గ్రామ పార్టీ ఎన్నిక



ఖానాపూర్, జనవరి 1, మనంన్యూస్ః మండలంలోని మంగళవారిపేట శివారు వేప చెట్టు తండా టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా భూక్య వెంకన్నను ఏకగ్రీవంగా మండల బిసి సెల్ అధ్యక్షుడు వల్లెపు శ్రీను ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ ఉపాధ్యక్షుడిగా దేవేందర్, సహాయ కార్యదర్శి దారావత్ బిచ్చనాయక్, కోశాధికారిగా తేజావత్ రెడ్యాలను ఎన్నుకున్నారు.నాజితండాలోమండలంలోని మంగళవారిపేట శివారు నాజితండా టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా భూక్య కిషన్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌నాయక్, నరేష్‌నాయక్, రాజునాయక్, వాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెప్రగతికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలి

నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నర్సంపేట మండలంలో రెండో విడత చేపడుతున్న పల్లె ప్రగతికి భారీ సంఖ్యలో ప్రజలు హజరుకావాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్య పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని అర్‌ఆండ్ బి అతిది గృహంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5 తారీకున చేపట్టె పల్లె ప్రగతికి ఇటుకాలపెల్లి, ముత్తోజీపేట, రాజుపేట గ్రామాలలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు హజరై వారి సమస్యలను రాష్ట్ర సివిల్‌సప్లైయ్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డికి వివరించాలన్నారు. కేసిఆర్ కన్న కలళలను దృష్టిలో పెట్టుకుని రైతాంగాన్ని రైతుల కష్టాన్ని గుర్తించి 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కేసిఆర్‌కు మండల పార్టీ అద్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఇటుకాలపెల్లి గ్రామంలో


సమావేశంలో మాట్లాడుతున్న మచ్చిక

ఈనెల 4 నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎ ంపిపి భాదావత్ భద్రమ్మ, ఎంపిటిసి కట్ల సుధాకర్, సర్పంచు సున్నం కొవ్మాలు, ఎండి చాంద్‌పాష, బానోతు కిషన్‌నాయక్, దండిగ రమేష్, చిన్న బాబు, గోలి శ్రీనువాసరెడ్డి, నంద్యాల సుధాకర్, సొసైటి డైరెక్టర్ రాజమౌళి, పంత్, రహమోద్దీన్,శ్రీను, రామాచారిలు పాల్గొన్నారు.


క్యాలెండర్ అవిష్కరణలో చైర్మన్

అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషిచేస్తా

నగరపంచాయతీ చైర్మన్

నాగెల్లి వెంకటనారాయణగౌడ్

నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నర్సంపేట పట్టణ ప్రజలు అన్ని వర్గాల వారిని అభివృద్ధిచెందడానికి కృషి చేస్తానని నర్సంపేట నగరపంచాయతి చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని పద్మశాలి పంక్షన్ హాల్‌లో సోమవారం పద్మశాలి సంఘం రూపొందించిన 2018 కొత్త క్యాలెండర్‌ను అవిష్కరించారు. మార్కెండయకాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పద్మశాలి కులస్తులు సంఘటితంగా అభివృద్ధి చెందడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్, మునిగాల వెంకట్ రెడ్డి,బాల్నె సర్వేశం, కూచన శ్రీనువాసరావు, గుంటికిషన్, పెండెం వెంకటేశ్వర్లు, మండల శ్రీనువాస్, మేర్గు వరక్ష్మి,కోటేశ్వర్, పర్శ శ్రీదర్, వెలుదండి స్వరూప, కోదాటి అనిత, సంగెంనర్సయ్య, కోదాటి వీరస్వామి, గడ్డం రాజేందర్, కోదాటి మోహనకృష్ణ,శంకరయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

వరంగల్ గ్రామీణం

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నల్లబెల్లి జనవరి 1 మనం న్యూస్:మండలంలోని రుద్రగుడెం గ్రామానికి చేందిన 5వ వార్డు సభ్యురాలు కౌడగాని ఉమ -ఉపెంధర్,లకిడె శివాజి,గోపాల్ రావు,రవి,బాలాజీ లతోపాటు 20 కుటుంబాలకు చేందిన టిఆర్ఎస్ పార్టి కార్యకర్తలు సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మండలపార్టిలో చేరారు.ఈసందర్బంగా మాధవరెడ్డి మాట్లాడుతు అధికారంలో ఉన్న,లేకపోయిన కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిని కంటికి రెప్పల కాపాడుకుంటానన్నారు. కొత్తగా పార్టిలో చేరిన వారికి,వారి స్ధాయిని బట్టి మండల మరియు నియోజకవర్గ స్ధాయిలో పార్టి పధవులు ఇచ్చి వారి సేవలను పార్టికి వినియోగించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హింగె మురళి,స్ధానిక మండల పార్టి అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వైనాల కార్తీక్,మండల యూత్ అధ్యక్షుడు వైనాల కార్తీక్,రుద్రగుడెం గ్రామా పార్టి అధ్యక్షుడు తిరుపతి,రాజిరెడ్డి,మాలోతు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సంగెం, జనవరి 1, మనంన్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలో రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు రైతులు, సమన్వయ కమిటీ సభ్యులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నందుకు ఆయన కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసం సాంబయ్య, ఎంపిటిసి పొన్నాల నర్సయ్య, నాయకులు కొడూరి సదయ్య, కమిటీ సభ్యులు సుధాకర్, రమేష్, కిష్టయ్య, బుచ్చిరెడ్డి, శ్రీను, లక్ష్మణ్‌రావు, స్వామి, కోర్నేలు, కుమారస్వామి, వార్డుసభ్యులు మల్లిఖార్జున్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

శాయంపేట, జనవరి 1, మనంన్యూస్ః మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన పిట్టల నర్సయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావు సందర్శించి పరామర్శించారు. ఆయనతోపాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఏసీపీని సన్మానించిన టీడీపి నాయకులు



పరకాల , జనవరి 1, మనంన్యూస్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం టీడీపి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ శ్రీనివాసచారీ ఆధ్వర్యంలో ఏసీపి సుదీంద్ర కుమార్‌ను కలిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31 వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత మద్యం సేవించకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టి తమ సిబ్బందితో గల్లీగల్లీనా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి నేరాలను అదుపులోకి తీసుకురావడం చాలా అభినందనీయమని కొని యాడారు. అనంతరం ఏసీపీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు రాజేశ్వర్‌రావు, రవీందర్, కృష్ణ, నాగరాజు, ప్రకాష్, ఆంజనేయులు, యుగేందర్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన జీఎస్ఆర్



శాయంపేట, జనవరి 1, మనంన్యూస్ః మండలంలోని కొప్పుల, మైలారం గ్రామాలలో ఇటీవలకాలంలో అనారోగ్యంతో మృతిచెందిన మృతుల కుటుంబాలను టిఆర్ఎస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. సోమవారం కొప్పుల గ్రామానికి చెందిన పిట్టల నర్సయ్య, మైలారం గ్రామానికి చెందిన నాలుక చంద్రమౌళి కుటుంబాలను సత్యనారాయణరావు పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దుదిపాల బుచ్చిరెడ్డి, అరికిల్ల రవి, పులి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి భద్రయ్య పాల్గొన్నారు.

కేసీఆర్‌కు క్షీరాభిషేకం చేసిన టీఆర్ఎస్ నాయకులు

పరకాల రూరల్ , జనవరి 01, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ ఫలాలను అందిస్తున్న సందర్భంగా నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండలంలోని లక్ష్మీంపురం గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రకాష్‌రావు మాట్లాడుతూ ఆడపడుచులకు, కేసిఆర్ కిట్లను అందించడం వలన ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కేసిఆర్ కిట్లతో ప్రభుత్వం ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగడంతో పేద ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆముదాలపెల్లి అశోక్, వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు

- నూతన సంవత్సరంలో అపశృతి
- బాధితునికి ఆర్థిక సాయం అందించిన పెద్ది

దుగ్గొండి, జనవరి 1, మనం న్యూస్ : మండలంలోని మతహ్మాదాపురం గ్రామంలో పల్లె ప్రగతి అట్టహాసంగా నడుస్తున్న తరుణంలో,మరోపక్క నూతన సంవత్సర వేడుకలతో పల్లె ప్రగతిలో కలుసుకున్న ప్రతీ ఒక్కరు హ్యాపీన్యూయర్ బదులు చెప్పుకుంటున్న వేలలో సోమవారం ఉన్నట్టుండి అదే గ్రామానికి చెందిన మిట్టపెల్లి. ప్రశాంత్ అనే యువకుడు తన కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురిచెంది తన ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇట్టి సంఘటనను తెలుసుకున్న గ్రామస్తులు హుటాహూటీనా పల్లె ప్రగతి బాటనుండి బాదితుని వద్దకు చేరుకుని మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు అప్పటికే దాదాపు 85 శాతం ప్రశాంత్ కాలిపోయి తీవ్ర అవస్తలకు గురవుతున్నాడు. వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుధర్శన్ రెడ్డి బాధితునికి ధైర్యం చెప్పి ప్రస్తుత వైద్య ఖర్చులకని రూ.10 ఆర్థిక సహాయాన్ని అందించారు.ప్రశాంత్ తల్లి దండ్రులైన స్వరూప సాంబయ్యలను పెద్ది ఓదార్చాడు. కిరోసిన్ మంటల్లో కాలిన ప్రశాంత్ ఎందుకని ఈఅఘాయిత్యానికి పాల్పడ్డాడు, కుటుంబ కలహాలు ఏ విషయంలో వచ్చాయన్నది ఇంకా తియాల్సి ఉంది.బాదితడు న్సంపేటలో స్కూటర్ మెకానిక్‌గా పనిచేస్తాడని తెలిసింది, తల్లిదండ్రులకు ఇతను రెండవ కుమారుడు.



ఎట్టకేలకు నూతనసంవత్సరం రోజు, ప్రల్లె ప్రగతి నడుస్తున్న రోజు మహ్మాదాపురం గ్రామంలో ప్రశాంత్ చేసుకున్న సంఘటనకి విశాదఛాయలు అలుముకున్నాయి.

ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం



బయ్యారం,మనంన్యూస్: విద్యుత్‌షాట్ సర్క్యూట్ వల్ల పూరిల్లు దగ్ధమైన సంఘటన సోమవారం మండలంలోని కంబాలపల్లి గ్రామ పంచాయితీలోని కోయగూడెంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన తాటి కృష్ణ డిసెంబర్ 31 సందర్భంగా పక్క వీధిలోని చర్చిలోకి కటుంబంతో సహా ప్రార్థనకు వెళ్ళగా ఆ సమయంలో ఇంట్లోని విద్యుత్ వైర్లు కాలిన కారణంగా ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, దానిలో ఉన్న పత్తి బట్టలు, నగదు, కోళ్ళు, పూర్తిగా కాలిపోయాయని దీంతో సుమారు 80 వేల నష్టం వాటిల్లినట్లుగా వారు తెలిపారు. సంఘటన స్థలానికి రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ బాజీలాల్ సందర్శించి నష్టపరిహారం వచ్చేలా చూస్తానని తెలిపారు.

ఆసరా పెన్షన్ కోసం వెళ్లి వస్తూ వృద్ధుడి మృతి

శాయంపేట, జనవరి 1, మనంన్యూస్ః మండలకేంద్రానికి చెందిన గంగుల రామయ్య (70) సోమవారం ఆసరా పెన్షన్ కోసం పోస్టాఫీస్‌కు వెళ్లి వస్తున్న క్రమంలో పొద్దంతా అక్కడే ఉండి నిరీక్షించిన వృద్ధుడు భారీ క్యూలైన్ మూలంగా తన పేరు ఎంతకీ రాకపోవడంతో నిరాశతో ఇంటికి వెళుతున్న క్రమంలో దారి మధ్యలో ప్రాణాలు కోల్పోయిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...పొద్దంతా పోస్టాఫీస్ వద్ద క్యూలో నిల్చున్న రామయ్య ఆరోగ్యం బాగా లేదంటూ ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో దారి మధ్యలో నిలువున కుప్పకూలి మృతి చెందినట్లు తెలిసింది.



ఎరువుల షాపుకి ఆధారుకార్డు తప్పనిసరి

కమలాపూర్, జనవరి 1, మనంన్యూస్: రైతులకు ఫర్టిలైజర్ షాప్‌లవద్ద ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు నగదురహిత బదిలీ పథకం ద్వారానే కొనుగోలు చేయాలని యంపిపి లాండిగే లక్ష్మన్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రమైన కమలాపూర్‌లో మండల వ్యవసాయశాఖ అధికారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతు డిపోనందు యంపిపి లాండిగే లక్ష్మన్‌రావు, జడ్‌పిటిసి మారపెల్లి నవీన్‌కుమార్ డిబిటి మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వం అమలు చేస్తున్న నగదు బదిలీ పథకం 1 జనవరి నుండి అమలులోనికి రానున్నదని తెలిపారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు డీలర్ వద్దకు తప్పని సరిగా ఆధారు కార్డుతో వెళ్ళి కొనుగోలు చేయాలని సూచించాం ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరపు సమ్మయ్య, యంపిటిసి బాలసాని రమేష్‌గౌడ్, ఫర్టిలైజర్ అసోసియోషన్ అధ్యక్షులు నూక సాంబమూర్తి,గీలర్లు హుస్సేనుపల్లి బిక్షపతి, గట్లు నారాయణ, మండల టిఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల రమేష్ వలిగే సాంబరావు వినయ్ రైతులు పాల్గోన్నారు.



డీబీటీ మిషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

టాటా మ్యాక్సీ-ద్విచక్ర వాహనం ఢీ

భీమారం, జనవరి 1, మనంన్యూస్ః హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఆదివారం రాత్రి 11.30గంటల ప్రాంతంలో టాటా మ్యాక్సీ-ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం టిఎస్ 03 ఇపి 0376 నెంబర్ గల ద్విచక్రవాహనంపై వెళుతున్న తలసాల శ్రీనివాస్ హన్మకొండలో తన పని ముగించుకుని తన నివాసం కమలాపూర్ మండలం నేరేళ్ల గ్రామానికి వెళుతుండగా ఎర్రగట్టుగుట్ట మూలమలుపు తిరుగుతుండగా ఎపి 15 టివి 2437 నెంబర్ గల టాటా మ్యాక్సీ డ్రైవర్ బానోతు రవి కరీంనగర్ హైవేపై వరంగల్ వైపునకు వెళుతున్న వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనదారుడికి తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108కు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ద్విచక్రవాహనదారుడిని చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ అరికట్టాలి

- తెలంగాణ ప్రజాఆరోగ్యపరిరక్షణ నియోజకవర్గ అధ్యక్షుడు బోగం మధు

భీమదేవరపల్లి, జనవరి 1, మనం న్యూస్ః హుస్నాబాద్, ములుకనూర్ ప్రాంతాల్లో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ నియోజకవర్గ అధ్యక్షులు బోగం మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములుకనూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మధు మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో మౌళిక వసతులు అస్తవ్యస్థంగా ఉన్నాయన్నారు. ఓపీల పేరిట అధిక ఫీజులు వసూలుచేస్తూ ఆర్ఎంపీలను, పిఎంపిలను మధ్యవర్తులను నియమించుకొని అమాయక పల్లే ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తున్నారన్నారు. ఆసుపత్రుల్లో మరుగుదోడ్లు శుభ్రత పాటించడంలేదన్నారు. అవసరంలేకున్నా ఆపరేషన్ల పేరిట అధిక ధరలకు చేస్తూ ఎదురు అడిగిన రోగులను వ్యాధుల పేరిట భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తనిఖీలు నిర్వహించాల్సిన ప్రభుత్వ అధికారులు మౌనంగా ఉండటానికి మతలబు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం తమ పద్దతి మార్చుకోకపోతే తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ తరుపున ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు.

అంతక్రియల్లో పాల్గొన్న ఇనుగాల

పరకాల రూరల్ , జనవరి 01, మనంన్యూస్ : మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిన్నింటి మలహల్‌రావు (80) సోమవారం ఆదివారం రాత్రి అనారోగ్యంతో ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంతక్రియల్లో పాల్గొన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టయ్య, నాగయ్య, పసుల రమేష్ తదితరులు ఉన్నారు.



రోజురోజుకూ బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

– బీజేపీ అర్బన్ జిల్లా

అధ్యక్షురాలు రావు పద్మ

హన్మకొండ టౌన్, జనవరి 1, మనంన్యూస్ః భారతీయ జనతా పార్టీకి 44వ డివిజన్‌లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ బూత్ పోచమ్మకుంటలోని సగరకాలనీలో బిజెపి అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ప్రజలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, ఇన్ని రోజులు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నది, ఆ నిధులను వారి స్వలాభం కోసం ఏవిధంగా దారి మళ్లిస్తుందని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. కుంద్రప్రభుత్వం అందిస్తున్న ని . దులను సక్రమంగా వినియోగించాలంటే బిజెపి అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డి కమలం పువ్వు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ అధ్యక్షుడు దొంతుల వాసుదేవరెడ్డి, బిజెపి నాయకులు శనిగరం విజయ్, కురిమిళ్ల సదానందం, గురుమూర్తి శివకుమార్, సంగని జగదీశ్వర్, తాళ్లపల్లి కుమారస్వామి, మందాటి వినోద్, దేశిని సదానందం, బాకం హరిశంకర్, పుప్పాల రాజేందర్, వలపదాసు రాంమనోహర్, పుల్యాల రవీందర్‌రెడ్డి, గుండమీది శ్రీనివాస్, మేకల రాజవీర్, రియాసత్, గై సారంగపాణి, అంకాల జనార్ధన్, పృథ్వీరాజ్‌గౌడ్, తంగెళ్లపల్లి రమేష్, సాయి, కవిత, మునిగల పద్మ పాల్గొన్నారు.



అయ్యప్ప గుడి నిర్మాణం, అన్నదాన కమిటీ ఎన్నిక



కమలాపూర్, జనవరి 1, మనంన్యూస్: మండలకేంద్రమైన కమలాపూర్ శ్రీధర్మశాస్త్రా సేవా సమితి సర్వసభ్య సమావేశం సోమవారం రామాలయంలో అయ్యప్ప సేవకులు మండల అధ్యక్షుడు పెరుమండ్ల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు ఈందుర్తి జానకిరామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలకేంద్రంలో అయ్యప్ప గుడి నిర్మాణం, మండల దీక్ష నిత్య అన్నదాన కార్యక్రమాల కోసం నూతన కమీటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈటల భద్రయ్య, చెర్మన్ సింగిరికొండ యుగేందర్, ప్రదాన కార్యదర్శి నేరేళ్ళ అశోక్, ఉపాద్యక్షులు విజయగిరి చంద్రసేనాచారి, పల్లే నరేందర్ రెడ్డి, కోశాధికారి రామగిరి శ్రీధర్, సమన్వయకర్త జడల సాంబయ్య, అన్నదాన కమిటీచైర్మన్ పబ్బు ఎల్లగౌడ్, కార్యవర్గ సభ్యులు మాటేటి రాజేశం, జక్కు కృష్ణమూర్తి, చల్లూరి రమేష్, ఎడ్ల రాము ఎన్నికైనట్లు తెలిపారు.

ఇగ్నో ప్రవేశాలకు తుదిగడువు 31

కెయు క్యాంపస్, జనవరి 1, మనంన్యూస్ః వరంగల్‌లోని లాల్ బహదూర్ కళాశాలలోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) స్టడీ సెంటర్‌లో వివిధ కోర్సులలో ప్రవేశాలకు చివరి తేదీ ఈనెల 31 అని కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డిహెచ్ రావు సోమవారం తెలిపారు. ఇగ్నోలో సర్టిఫికేట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, పిజి కోర్సులలో నేరుగా ప్రవేశాలు పొందవచ్చని స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ ఎస్.వి.రమణారెడ్డి తెలిపారు. ఇగ్నోలో వివిధ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించే కోర్సుల గురించి తెలియజేస్తూ పౌల్ట్రీ ఫామింగ్, జియో ఇన్‌ఫర్‌మాటిక్స్, అర్బన్ ప్లానింగ్, రూరల్ డెవలప్‌మెంట్, న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ మొదలగు సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా కోర్సులతోపాటు డిగ్రీ, పిజి కోర్సులలో ఇగ్నోలో ప్రవేశాలు ఆన్‌లైన్‌లో పొందవచ్చని చెప్పారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎసి.ఇన్ ఇగ్నో వెబ్‌సైట్ ద్వారా ప్రవేశాలు పొందాలి. మరిన్ని వివరాలకు కళాశాలలోని ఇగ్నో స్టడీ సెంటర్‌లో, 9849381085 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

గదులున్నా...గ్రంథాలయంకు ఉపయోగంలేదు

భీమదేవరపల్లి, జనవరి 1, మనం న్యూస్ః భీమదేవరపల్లి మండలకేంద్రంలో ఏకైక గ్రంథాలయం కలదు. ఇది తాత్కాలికంగా శిథిలావస్థలో ఉన్నా ఒక భవంతి నడుస్తున్నది. నిత్యం పాఠకులు, విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంచుకునేందుకు, పోటీపరీక్షలకు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. కానీ భవంతి శిథిలావస్థలో ఉండటంతో ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ నిధులు మంజూరు చేయగా నూతన భవన నిర్మాణం పూర్తి కాలేకపోయింది. సరిపడా గదులున్న గ్రంథాలయానికి ఉపయోగపడకపోవడం భాదకరమన్నారు. వెంటనే



నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయ భవనం

సంపూర్ణంగా నిర్మించి నిరుద్యోగులకు అంధుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పచునూరి కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎపీ ట్రాన్స్‌జెండర్స్ పాలసీ విడుదల

– టీ–టీడీపీ శ్రేణుల హర్షం

కేక్ కట్ చేసి సంబురాలు



వరంగల్ టౌన్, జనవరి 1, మనంన్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ పాలసీని విడుదల చేసినందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు సిలువేరు రవీందర్‌రావు ఆధ్వర్యంలో వరంగల్ పోస్టాఫీస్ సెంటర్‌లో సోమవారం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపారబ్రహ్మ, ఎపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలో భాగంగా ఎపీ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ పాలసీని విడుదల చేసి వారికి ఎన్నికలలో పోటీచేసే హక్కును కల్పించడంతోపాటు 18సంవత్సరాలు నిండిన వారికి నెలకు 1500రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. విద్య, ఉద్యోగాలతోపాటు వారిపట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని, ఈ పాలసీతో ఎపీ ప్రభుత్వంలో 43769మంది ట్రాన్స్ జెండర్లకు సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ పౌరసంఘాల నాయకులు గోరంట్ల శరత్‌బాబు, చెరుకు నర్సింహా, సిపిఐ నాయకులు ఎలగొండ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల లింగమూర్తి, వరంగల్ టి–టిడిపి నాయకులు అర్బన్ నాయకులు ఇనుముల అజయ్, రాజు, సాయిరాం, టిఎన్‌ఎస్‌ఎఫ్ అర్బన్ అద్యక్షుడు తౌటం సంపత్, అయిత అరుణ్‌కుమార్, శ్రీకాంత్, కుమార్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన రైల్వే కాంట్రాక్టర్

కాజీపేట, జనవరి 1, మనంన్యూస్ః నూతన సంవత్సరం–2018 సందర్భంగా కాజీపేటలోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ పి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం గత తొమ్మిది సంవత్సరాల నుండి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రైల్వే డిజీల్ లోకో షెడ్ డిఇఇ రవికుమార్ హాజరై ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కొత్త



సంవత్సరం అంటే విందులు, వినోదాలే కాదు ఇటువంటి కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవి, క్రిష్టోఫర్, కృష్ణ, సిరిల్ లారెన్స్, వినోద్ పాల్గొన్నారు.

జాతరలో అన్నదానం

భీమదేవరపల్లి, జనవరి 1, మనం న్యూస్ః వీరభద్రుస్వామి మేరు కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జనవరి మాసంలో జరిగే కొత్తకొండ జాతరలో గత ఐదు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈసంధర్భంగా మేరు సంక్షేమ సంఘం మండల కమిటి సభ్యులు మాడిశెట్టి కుమారస్వామి మాట్లాడుతూ 14,15,16వ తేదీలలో భక్తులకు అన్నదానం అందుబాటులో ఉంటుందన్నారు.

వరంగల్ అర్బన్

మాజీ మంత్రి పొన్నాలను కలిసిన అర్బన్ జిల్లా కాంగ్రెస్ నేతలు



పొన్నాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

భీమారం, జనవరి 1, మనంన్యూస్ః మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, విరమల్ల రంజిత్‌రెడ్డి, కందుల ప్రశాంత్‌రెడ్డి తన నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దేశవ్యాప్తంగా విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు.

టిఆర్‌ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆరూరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భీమారం, జనవరి 1, మనంన్యూస్ః వరంగల్ అర్బన్ పరిధిలోని 57వ డివిజన్‌లో టిఆర్‌ఎస్–2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను అతడి నివాసంలో టిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కలుసుకుని నూతన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా 57వ డివిజన్‌కు సంబంధించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, 57వ డివిజన్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, బండ యాదగిరి, నంది శ్రీనివాస్, తోట నాగరాజు, చికిలా చంద్రశేఖర్, పావురాల సమ్మయ్య, కనకచారి, తిరుపతి, సురేష్, శివరాం, దేవరకొండ అనిల్, నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కడిపికొండ కుమ్మరుల క్యాలెండర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి, జనవరి 1, మనం న్యూస్ః వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ కుమ్మరులు కొత్తకొండ వీరభద్రుడికి గత 4వందల యేళ్ళుగా తొలి భోనం సమర్పిస్తున్నారు. ఈకార్యక్రమంలో సోమవారం ఆలయ చైర్మెన్ మార్పాటి మహేందర్‌రెడ్డి, ఈవో హరిప్రకాశ్‌రావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రస్వామి కుమ్మరులు అభివృద్ధి సంఘం నాయకులు దామెరుప్పల కోటేశ్వర్, మల్లయ్య, కొంరయ్య, భద్రయ్య, సాంబయ్య,రవి,వెంకటస్వామి,శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



వీరభద్రుని సన్నిధిలో ఎమ్మెల్యే రెడ్యా


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి జనవరి 1,మనంన్యూస్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని స్థానిక ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మెన్ రాజునాయక్, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికి స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెల ంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రభుత్వం తలపెటిటన సంక్షేమ పథకాలు త్వరగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. మీషన్‌భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లానీరు అందించేందుకు రెండు నెలల్లో పనులు పూర్తి అవుతుందన్నారు. సంక్షేమ ఫలాలు ప్రతి పేదవానికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాళేశ్వరం నుండి నియోజకవర్గానికి గోదావరి నీళ్ళు ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. 65 కోట్లతో ఎస్‌ఆర్‌ఎస్పీ కాలువ మరమ్మతులు చేపట్టినట్లు, వచ్చే ఏడాదికి ఖరీఫ్‌కు నీళ్ళు ఇస్తామని, చెరువులను నీటితో నింపుతామని తెలిపారు. అనంతరం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బజ్జూరి ఉమా, జడ్పీటీసీ కొణతం కవిత, పిచ్చిరెడ్డి, రైతు కోఆర్డినేటర్ బండి యాదయ్య, టీఆర్‌ఎస్ నాయకులు కొప్పుల వెంకటేశ్వర్లు, దైద భద్రయ్య, ఇరుగు వెంకన్న, వీరన్న, కన్నెగంటి వెంకటరమణ, టీఆర్ ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవి, కొణతం విజయ్, పూర్ణచంద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన వీరభద్రుని ఆలయం



భక్తులతో శ్రీభద్రకాళీవీర భద్రస్వామి ఆలయం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో రావటంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు, వారి వాహనాల పూజల కోసం అధిక సంఖ్యలో పాల్గొనటం దీనికి తోడు సోమవారం కావటంతో భక్తులు అధికంగా దర్శనానికి రావటంతో మండల కేంద్రం జనసంద్రంగా మారింది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో బారులు తీరటంతో స్వామివారి దర్శనానికి కొంత సమయం పట్టడంతో ఆలయ ప్రాంగాణం రద్దీవాతావరణం నెలకొంది.

- వీరభద్రస్వామిని దర్శించుకున్న మానుకోట మాజీ ఎమ్మెల్యే



మానుకోట మాజీ ఎమ్మెల్యే మాలోత్ కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, టీఆర్ఎస్వీ నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలుకుతూవీరభద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జన్మదిన వేడుకలలో భాగంగా కవిత కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను నియోజకవర్గ ప్రజలకు తెలిపారు.

సమిష్టి కృషితో పనులు చేయించుకోవాలి


బట్టల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

ఖానాపూర్, జనవరి 1, మనంన్యూస్ః గ్రామాలలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని బాప్టిస్ట్ చర్చిలోని నిరుపేదలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు దుస్తులను ఎమ్మెల్యే చేతుల మీదుగా 36మందికి అందజేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం సంపాదించిన దానిలో కొంతమేరకు దానం చేయడం చాలా అరుదు అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిదులు, ప్రజలు సమిష్టి కృషితోనే పనులు చేయించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, జడ్పీటిసి ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్, వైస్ ఎంపిపి శారద, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షంరెడ్డి, బ్లాక్ నాయకుడు నాగార్జున్‌రెడ్డి, నాయకులు ఎస్.కె.లాల్ సాహెబ్, వెంకట్రాంనర్సయ్య, సురేందర్‌రావు, రామాన ంద్, స్వామి గౌడ్, ఎస్.కె.ముస్తాఫా, ఉపేందర్, చర్చి ఫాదర్ మిల్టన్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో నవకాంతులు వెల్లివిరియాలి

హన్మకొండ టౌన్, జనవరి 1, మనంన్యూస్ః ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్న నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఇంటిలో కొత్త కాంతులు వెల్లివిరియాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పైడిపల్లి, వంగపహాడ్ గ్రామాలలోని చర్చిలలో జరిగే నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నూతన సంవత్సరంలో సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని అన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నూతన సంవత్సర కానుకగా రైతులకు 24గంటల ఉచిత కరెంట్‌ను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ అర్బన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లలితాయాదవ్, కార్పొరేటర్ బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ గుండు అశోక్, గ్రంథాలయ డైరెక్టర్ మధు, రాజేష్, భాస్కర్, సిఐ కిషన్, చర్చిల ఫాస్టర్లు పాల్గొన్నారు.



నిరంతర విద్యుత్ సరఫరా నిర్ణయం పట్ల రైతుల్లో ఆనందం

- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు
- నిరంతరం కరెంటుతో బావుల మనుగడ కష్టమే
- భూగర్భ జాలలు పెరుగుతేనే వ్యవసాయం అభివృద్ధి

మహబూబాబాద్, మనం న్యూస్, జనవరి1ః సమ్మైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత వ్యవసాయ రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలనే దృడ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులను అధికమించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకోని తెలంగాణ రాష్ట్రంలోని రైతన్నల కోసం నిరంతరం విద్యుత్ పంపిణి పథకంను ప్రారంభించారు. నిరంతరం విద్యుత్ పంపిణితో మహబూబాబాద్ జిల్లాలలోని రైతులు ఆనందంను వ్యక్తం చేస్తున్నారు. కాని 24 గంటల నిరంతరం విద్యుత్‌తో బోర్లు నిరంతరం నడవడంతో భూగర్భ జలాలు అడుగంటి బావుల మనుగడ ప్రశ్నర్ధకంగా మారే పరిస్థితి ఉంటుందని కోందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులను నింపడంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని రైతులు వారి మనోభావాలను వ్యక్తం చేస్తున్నారు.

బావులలో నీరు అడుగంటే ప్రమాదం ఉంది

రైతు.కాలేరు నేతాజీ. చెట్లుముప్పారం గ్రామం. నెల్లికుదురు మండలం



24 కరెంటు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం కాని రాబోయే రోజులల్లో బోర్లు నిరంతరం వాడటం వలన బావులలో నీరు అడుగంటే ప్రమాదం ఉందన్నారు. కాలువలతో చెరువులను నింపడం వలన బావులలో కూడా నీరు పెరిగే అవకాశం ఉంటుందాన్నారు.

పగటిపూట తోటలకు నీళ్ళు కట్టుకుంటాము.

రైతు. భూక్య కిషన్ గంధంపల్లి గ్రామం, బయ్యారం మండలం



ముఖ్య మంత్రి చంద్రశేఖర్‌రావు రైతులను దృష్టిలో పెట్టుకో ని 24గంటల నిరంత రం కరెంటును ఇవ్వ డం ఎంతో సంతోషం గా ఉన్నాది. ఇంతకు ముందు రాత్రి పూట కరెంటు ఉనప్పుడు చాల ఇబ్బందులు పడాల్సి వచ్చేది. తోటల దగ్గరకు రావలంటే విషకిటకాలు విద్యుత్ తీగలు గురించి ఎంతో ఆందోళన ఉండెది కాని ఇప్పుడు ఆందోళన లేదు పగటిపూట తోటలకు నీళ్ళు కట్టుకుంటాము.

నిరంతరం విద్యుత్ చాల సంతోషం

రైతు.. రాయిపెల్లి యాకయ్య, పెద్దవంగర...



వ్యవసాయనికి ప్రభుత్వం 24 గంటలు నిరంతరం విద్యుత్ అందించటం చాల సంతోషం కాని ఎక్కవ మంది రైతులకు నష్టాన్ని కల్గిస్తుంది. భూగర్భ జలాలు అడుగంటడంతో తక్కువ నీటి సౌకర్యం ఉన్న బోరు బావులు పూర్తిగా ఎండిపోయో ప్రమాదం ఉంది. బోర్లు ఎక్కువగా పెరిగే అవకాశాలు ఉన్నయి. భూగర్భ జలాల శాతం పెంచగలిగితే ఆర్ధికంగా రైతు ముందడుగు వేయవచ్చున్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం

రైతు... రేఖ నాగయ్య. మరిపెడ..



24గంటల కరెంట్ రైతుల అదృష్టం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయాని సహసాని కెసిఆర్ చేశారని, ఇప్పడు ఇస్తున్న 24గంటల కరెంటుతో పాటు మరిపెడ మండలనికి ఎస్సారెస్పీ జలాలు వస్తే రైతుల ఎంతో సంతోషిస్తారు. రైతుల ఇబ్బందులన దృష్టిలో పెట్టుకోని 24 గంటల కరెంటు ఇస్తున్న ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

కొడకండ్ల, జనవరి 1, మనంన్యూస్ః మండలంలోని రామవరం గ్రామానికి చెందిన ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ చైర్మన్ కటారి నరేందర్‌రావు కుటుంబాన్ని ఇటీవలకాలంలో మృతిచెందగా ఆ కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన పెండ్లి రామనర్సమ్మ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా విడుదలైన 47వేల చెక్కును, కొడకండ్ల మండలానికి చెందిన మమత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 60వేల రూపాలయ చెక్కును స్థానిక ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సీఎం కేసిఆర్ చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ రామోజీ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సిహెచ్.రాజిరెడ్డి, నాయకులు ప్రేమ్‌కుమార్, నేతి సోమరాములు, సోమేశ్వర్ రావు, శ్రీను, విక్రమ్‌గౌడ్, శ్యామ్, రాములు, శోభన్‌గౌడ్ పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణారావు



.... మహేందర్‌రెడ్డి



తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
   1) స్టాలిన్ 2) లెనిన్
   3) మావోట్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
   1) గురు తేజ్‌బహదూర్
   2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
   4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
   1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
   2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
   3) సర్ థామస్ హిస్లాస్ - పిండారులను అణిచి వేశాడు
   4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1881 2) 1882
   3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
   1) 1752 2) 1754
   3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
   1) బసవరాజు అప్పారావు
   2) వెలగా వెంకటప్పయ్య
   3) రావిచెట్టు రంగారావు
   4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
   1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
   2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
   3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
   4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
   1) మాదాల వీరభద్రరావు
   2) చిలుకూరి వీరభద్రరావు
   3) న్యాయపతి రాఘవరావు
   4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1908 2) 1910
   3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
    1) 1858 2) 1859
    3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
    1) తెనాలి 2) నూజివీడు
    3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
    1) అహ్మదాబాద్ 2) చంపారన్
    3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
    1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
    3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
    4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా భిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
    1) సామ్ బిసాయ్ 2) సేవారాం
    3) చిత్తుర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
    1) పుణె 2) నాగ్‌పూర్
    3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
    1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
    3) డ్యూక్ ఆఫ్ కానాట్
    4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
    1) 1928 మార్చి 23
    2) 1928 ఏప్రిల్ 16
    3) 1929 సెప్టెంబర్ 13
    4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
    1) మినూమసానీ
    2) జయప్రకాశ్ నారాయణ్
    3) అచ్యుత్ పట్వర్ధన్
    4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
    1) పొణకా కనకమ్మ
    2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
    3) డొక్క సీతమ్మ
    4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రాజేంద్ర సింహాజీ - ఆపరేషన్ పోలో
    2) బట్లర్ కమిటీ - 1927
    3) సూర్యసేన్ - మాస్టర్ దా
    4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
    1) 1601 2) 1602
    3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
    1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
    3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేళీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
    1) రెండో అక్బర్ 2) షా ఆలం
    3) మహ్మద్ షా
    4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
    1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
    3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
    4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

    1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
    3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
    1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
    1) ప్రాణకా కనకమ్మ
    2) భారతీదేవి రంగా
    3) దువ్వూరి సుబ్బమ్మ
    4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
    1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
    2) రామకృష్ణ మిషన్ - బేలూరు
    3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
    4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
    1) డబ్ల్యూసీ బెనర్జీ
    2) మదన్‌మోహన్ మాలవ్య
    3) విఠల్‌బాయ్ పటేల్
    4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
    1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
    3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
    1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
    1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
    2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
    3) అల్లూరి సీతారామరాజు మరణం
    4) క్రిప్స్ రాయబారం
33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
    1) లాలాలజపతిరాయ్
    2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) జార్జియూల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
    1) 1910 2) 1911
    3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
    1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
    2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
    4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
    1) విఠలాలయం 2) పద్మమహల్
    3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
    1) శాంతిస్వరూప్ భట్నాగర్
    2) జమ్నాలాల్ బజాజ్
    3) ప్రఫుల్ల చంద్రరాయ్
    4) అశుతోశ్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
    1) నికోలాయ్ మనుక్సి
    2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
    4) నికోలాకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
    1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
    2) జాతీయ సమైక్యత దినోత్సవం
    3) ప్రజాస్వామ పరిరక్షణ దినం
    4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
    1) బాలగంగాధర్ తిలక్
    2) మహాదేవ గోవింద రనడె
    3) డబ్ల్యూసీ బెనర్జీ
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
    1) కాశీనాథుని నాగేశ్వరరావు
    2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
    3) రాయప్రోలు సుబ్బారావు
    4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
    1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
    3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    4) కార్నేలియా సోరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
    1) 1946 ఆగస్టు 18
    2) 1945 అక్టోబర్ 18
    3) 1945 ఆగస్టు 18
    4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
    1) మద్రాస్ 2) బెంగళూరు
    3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1939 2) 1941
    3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
    1) యోగా దినోత్సవం
    2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
    3) కార్మిక దినోత్సవం
    4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
    1) బిపిన్ చంద్రపాల్
    2) బాలగంగాధర్ తిలక్
    3) లాలాలజపతిరాయ్
    4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
    1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
    3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
    1) 1946 జూలై 4
    2) 1946 ఆగస్టు 14
    3) 1946 సెప్టెంబర్ 16
    4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
    1) బనియా 2) తలవరి
    3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాటాలు రాసిందెవరు?
    1) రావి నారాయణరెడ్డి
    2) చంద్ర రాజేశ్వరరావు
    3) పుచ్చలపల్లి సుందరయ్య
    4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
    1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
    3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
    1) వరంగల్ జైలు
    2) మామనూర్ జైలు
    3) నిజామాబాద్ జైలు
    4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
    1) మీర్ మహబూబ్ అలీఖాన్
    2) సికిందర్ జా
    3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
    1) 1901 2) 1902
    3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3;
11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1;
16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4;
21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3;
26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4;
31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4;
36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4;
41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1;
46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4;
51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లిష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

జయశంకర్

రేపు అభివృద్ధి పనులను పరిశీలించనున్న స్పీకర్

చిట్యాల/మనంన్యూస్‌ఃజనవరి 01,మండలకేంద్రంలోని పలు అభివృద్ధి పనులను బుధవారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పరిశీలిస్తారని మండల అధ్యక్షులు కుంభం రవిందర్‌రెడ్డి తెలిపారు.అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం చల్లగరిగలో ప్రగతినివేదన చేస్తారని తెలిపారు.సోమవారం గ్రామకమిటి సమావేశం జరిగినదానిలో భాగంగా రవిందర్‌రెడ్డి వెల్లడించారు.నైన్‌పాక గ్రామంలోని నాపాక దేవాలయాన్ని సందర్శించి మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి వెంకట్రావ్‌పల్లి(సి) వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తు రూ.10 కోట్లతో నిర్మించిన సివిల్ ఆసుపత్రినూతనభవనాన్ని పరిశీలిస్తారన్నారు.2.5 కోట్లతో నిర్మించిన మార్కెట్ గిడ్డంగులను పరిశీలిస్తూ 5 లక్షల రూపాయలు గ్రామపంచాయతి నిధులతో చేపట్టిన ఎల్ఇడి హైమాస్‌లైట్లను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం చల్లగరిగ గ్రామంలో 10 లక్షలతో నిర్మించిన ముదిరాజ్ భవనాన్ని ప్రారంభించి ప్రగతినివేదన చేస్తారని రవి ందర్‌రెడ్డి తెలిపారు.

మండలంలోని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి మల్లయ్య, అశ్శం తిరుపతి,పిట్టల సుదాకర్,కోడెల రాయ మల్లు, జన్నె యుగేందర్,గురుకుంట్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది

ఏటూరునాగారం జనవరి 1 మనం న్యూస్ః ఏటూరునాగారం మండల కే ంద్రంలో నెల కొన్న సమస్యలపై మహాత్మా నివైనై మల్లీ మేల్కొని పరిష్కార మార్గం గ్రామ పాలకులకు తెలియ చేయాలని ఏటూరునాగారం తెలుగుదేశం మండల కమిటీ నాయకుల బృందం ఆదివారం గాంధీ విగ్రాహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారాయని, ప్రదాన ర హదారి సిసి రోడ్డు అయినప్పటికి రోడ్డంతా దుమ్ముతో నిండి వాహనాల రాకపోకలతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని మండల టిడిపి బృందం ఆదివారం పర్యటించి ఆరోపించారు. అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినప్పటికి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఆదివారం టిడిపి మండల కమిటీ మండల అధ్యక్షుడు తిప్పనపెల్లి సుదర్శన్ ఆద్వర్యంలో వ ర్కింట్ అధ్యక్షుడు బట్టు రమేష్ అధ్యక్షతన గ్రామంలోని పలు రోడ్లని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ గ్రామంలో రోడ్లపై పశువులు ఎక్కువగా తిరుగడంతో రోడ్లన్ని ధ్వంసం అయి దుమ్ము వెదజల్లి ప్రజలు అనారోగయం పాలవుతున్నారని వారు ఆరోపించారు.అంతే కాకుండా వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా సంబందిత అధికా రులు గ్రామ సమస్యలపై స్పం దించి రోడ్లపై దు మ్ము లేవకుండా తగు చర్య లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయ కుడు వై.ర మణ, ఖాదర్, సిరా జ్, అజీ జ్, డొంగిరి రాం నర్సయ్య, వెంక ట్రావ్, శ్రీను, రామార్తి, చిన్ని, శంకర్, కొండల్, గౌస్, రామారావు తదితరులు పాలొ ్గన్నారు.



ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

ములుగు, జనవరి 1, మనం న్యూస్ ః మండలంలోని మహిళలు యువతి, యువకులు మండలంలోని ప్రజలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఘనంగా 2018 నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకుని ఉదయం లేచి తలంటు స్నానం చేసి ఇంటి మూగింట్లో అనేక రకాల రంగులతో ముగ్గులు వేసి నూతన స ంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల ప్రజలు స్నేహభావంతో కలిగి ఉండి ప్రతి ఒక్కరు నూతన సంవత్సరం వేడుకలను సంతోషంగా జరుపుకున్నారని మండల ప్రజలు అన్నారు.

4 న రామప్ప కౌలు భూముల వేలంపాట

వెంకటాపూర్, జనవరి 1, మనం న్యూస్ ః ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవస్థానానికి సోమవారం రోజున కౌలు భూముల వేలం పాట ఈనెల 4 న ఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయంలో వేలం పాట జరుగనున్నట్లు ఇఓఓ చిందం శ్రీనివాస్, గుడి చైర్మన్ పోతుగంటి సదాశివరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ రామప్ప రబి ఒకే పంటకు ఈనెల 4 న బహిరంగ వేలం వేయనున్నట్లు ఈ పాటకు ప్రతి ఒక్కరు ఆసక్తిగల వారు హాజరు కావాల్సిందిగా వారు అన్నారు.

బెగులూర్ చర్చీ లో దుస్తుల పంపిణీ

మహదేవ్‌పూర్ మండల పరిధిలోని బెగులూర్ గ్రామంలోని చర్చిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యే ప్రార్థనలు చేపట్టారు.అనంతరం నిరుపేద క్రైస్తవులకు పాస్టర్ ప్రకాశ్ ఆద్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో సుమారు యాబై మంది నిరుపే క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల మాధవ్,ఆకుల దయాకర్, సత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బెతస్త గాస్టల్ మినిస్ట్రీస్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మహదేవ్‌పూర్ ,జనవరి 1,మనం న్యూస్ ః మహదేవ్‌పూర్ మండల కేంద్ర ంలోని బెతస్త గాస్టల్ మినిస్ట్రీస్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో భాగంగా చర్చీ పాస్టర్ అబ్రహాం,మోజెస్ సిస్టర్ హదస్స ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు,ప్రార్థనలు చేపట్టారు.అనంతరం మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన కార్యక్రమములు దేవుడు ఇచ్చిన వాగ్దానాల గురించి వివరించారు.సంఘ విశ్వాసులు ఏసు ప్రభువు చేసిన మేలు గురించి వారి జీవితంలో చేసిన గొప్ప కార్యక్రమముల గురించి సాక్షంగా చెప్పుకున్నారు. భక్తి పారవశ్యంతో గేయాలపన చేశారు..అనంతరం సంఘ సభ్యులందరు కలిసి ప్రేమ విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మల్లన్న, వెంకన్న, పంతకాని శ్రీనివాస్,తిమోతి,,సంఘ విశ్వాసులు రవి, శామ్యూల్, కృష్ణ, నాని తో పాటుతదితరులు పాల్గొన్నారు.

ఎస్సి కాలనీలో తొలగిన నీటి కష్టాలు

మహదేవ్‌పూర్,జనవరి 1,మనం న్యూస్ ః మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఒకటో వార్డు లోని ఎస్సి కాలనీ వాసుల నీటి సౌకర్యం కోసం కాలనీలో ఏర్పాటు చేసిన హ్యాండ్ పంపు గత కొంత కాలంగా నిరుపయోగంగా మారడంతో కాలని వాసులు నీటి కోసం నానా తంటాలు పడ్డారు. కాలనీ వాసుల నీటి కష్టాలను తొలగించేందుకు కరెంట్ మోటార్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతిలో తీర్మానించడం మహదేవ్‌పూర్ సర్పంచ్ కోట రాజబాబు తెలిపారు .ఈ క్రమంలో గ్రామ పంచాయితి ఆద్వర్యంలో కాలనీలో బోర్‌కు కరెంట్ మోటార్ బిగించారు.ఈ బోర్ వాటర్ ను సోమవారం ప్రారంభించారు.కాలనీ వాసుల నీటి కష్టాలను గుర్తించి బోర్ వాటర్ వచ్చే విధంగా చొరవ చూపినందుకు సర్పంచ్‌కు ,పాలక వర్గానికి కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షాహినుల్లాఖాన్, వార్డు సభ్యులు, కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హేమాచల క్షేత్రంలో భక్తుల సందడి



మంగపేట జనవరి 1 ః మనం న్యూస్ః తెలంగాణాలోనే రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ది గాంచన మల్లూరు శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ పూజారి కైకర్యం రాఘవాచారీ, ఈశ్వరచందశర్మలు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల పేర గోత్ర నామాల పేరిట అర్చన చేసి స్వామి వారి విశిష్టతను అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికి అన్ని విధాలుగా శుభాలు జరగాలని భక్తులను దీవించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందచేశారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రముఖ డవ్, డ్యూపాంట్ కంపేనీల ప్రతినిదులు సంతోష్, నవీన్, ఏవిటి ప్రతినిది కాసర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని ధర్నా

మంగపేట జనవరి 1ః మనం న్యూస్ః మండల కేంద్రంలోని మద్యం వ్యాపారులు ఎంఆర్పీ ధరక ంటే ఎక్కువ రేటుకు మద్యం విక్రయాలు చేస్తున్నారని దీంతో మద్యం ప్రియుల జేబులకు తూట్లు పడుతున్నాయని పలు సంఘాల వారు ఆరోపించారు. కాగా మద్యం అధిక ధరలను నియంత్రించాలని వైన్ షాపు ఎదుటు దర్నా చేపట్టారు. ఈ దర్నాకు స్తానిక టిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. మద్యం అధిక ధరలకు ఎందుకు అమ్ముతున్నారని నిలదీసినందుకు, నిలదీసిన వారిపై లాఠీ చార్జీ చేయించడం దారుణమన్నారు. మద్యం వ్యాపారులు ఎంఆర్పి కంటే ఎక్కువ ధరలకు అమ్ముతుంటే చోద్యంలా చూస్తున్న ఎక్సైజ్ అధికారుల ఆంతరయమేమిటోనని పలు సంఘాల వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మద్యం ధరలను నియంత్రించకుంటే అన్ని సంఘాల ఆద్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

రేగొండ, జనవరి 01, మనంన్యూస్ : మండలంలోని విజయపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన తోకల రాదమ్మ, వంగ సదానందం వారి కుటుంబాలను టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత గండ్ర సత్యనారాయణ సోమవారం రోజున పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుబాలకు ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను అందజేయుటకు కృషి చేస్తానని అన్నారు. వీరి వెంట మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఏటూరునాగారం జనవరి 1ః మనం న్యూస్ః సోమవారం మండల కేంద్రానికి చెందిన జాడి సమ్మయ్య-సామ్మ దంపతుల రెండవ కుమారుడు 3 నెలల అబ్బాయి అకస్మాత్తుగా చనిపోయాడు. ఆ కుటుంబాన్ని బిసి సంఘం నాయకులు చిటమట రఘు పరామర్శించి దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రభుత్వం బాలింతల విషయంలో తల్లులకు అవగాహన కల్పించాలని, వీరి కొరక ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గర్బిణీలకు అంగన్‌వాడీ , ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ కడుపులోఉన్న పిండాన్ని గూర్చి తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. అంతే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్న రాంబాబు, కందకట్లవేణు, శ్రీను, పోగు రమేష్, గీకురు లక్ష్మీనారాయణ, చెన్న బిక్షపతి, ఎండి.గౌస్, కుదురుపాక శ్రీను, ఎండి.ఖలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

గోవింద రావుపేట, జనవరి 1, మనం న్యూస్ ః మండలంలోని పసర గ్రామంలో కంత మహేశ్వర కొండిన్య మహిళా సహకార పొదుపు సంఘం అధ్యక్షురాలు జక్కు రమాదేవి ఆద్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ కల్లుగీతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ , జిల్లా గౌడ సంఘాల సమన్వయ చైర్మన్ కారుపోతుల యాదగిరి గౌడ్ లు హాజరయ్యారు. తదానంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అదే విధంగా పసర గ్రామ మహిళా సంఘాన్ని ఆదర్శంగా తీసుకుని అన్ని గ్రామాలలో గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాదించాలని సూచించారు. ఈ వేడుకలలో పంజాల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, ఆరెల్లి శంకర్ గౌడ్, బుర్ర రమాదేవి, బొమ్మగాని పుష్పమ్మ , కక్కెర్ల సృజన , జక్కు గీత , జక్కు రేణుక, పంజాల మంజుల, లక్ష్మీ, సదాలక్ష్మీ, కమ్మ, పద్మ, హైమావతి, సునీత, సరిత, నీలమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ద్విచకవాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలు

మనం న్యూస్, వాజేడు, జనవరి 01, మండల పరిధిలోని గొల్ల శివారులో సోమవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేర గామానికి చేందిన జగపతి (25) మద్యం మత్తులో ద్వి చక్ర వాహనం నడుపుతుండగా అదుపుతప్పి వాహనంపై నుండి జారిపడడంతొ తీవ్ర గాయాలయ్యాయి, వేంటనే 108 సహాయంతొ స్థానిక పభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఘనంగా అయ్యప్ప మహా అన్నదానం

- పూజలో పాల్గొన్న ములుగు మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య
- వీరయ్యను సన్మానిస్తున్న అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు
- 1000 మందికి అన్నదానం చేసిన అయ్యప్ప సేవా సమితి



ఏటూరునాగారం జనవరి 1: మనం న్యూస్: 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో శ్రీ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాన్ని ఉదయం పవిత్ర గోదావరిలో స్వామి వారిని జల క్రీడలాడించిన అనంతరం ఊరేగింపుగా బయలుదేరి వచ్చి అయ్యప్ప నిర్మాణ ప్రాంగణంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 1000 మంది భక్తులతో పాటు కమిటీ సభ్యులు పాపయ్యగురుస్వామి, గౌరీశంకర్, బోడ సత్యం, అల్లిశ్రీను,వంగరి గోపి, జయకృష్ణ, సాంబయ్య, మల్లేష్, పెండ్యాల ప్రభాకర్, విగ్రహ దాత మాజీ జడ్‌పిటిసి కనుకుంట్ల రఘుస్వామి, శివాలయం అధ్యక్షుడు తాడూరిరఘు, దాతలు సిఐ రఘుచందర్, ఎస్ఐ కిరణ్‌కుమార్, లక్ష్మినర్సింహ జ్యూలరీ, దాసి లక్ష్మన్‌దేవ్, పారెస్టు భిక్షపతి, మేరుగు సత్యం, వసంత రమేష్, తదితర దాతలు అయ్యప్ప కుటీరం గురుస్వామి బోడ శంకర్ గురు స్వామి, మల్లికార్జున్, రాము, ప్రవీణ్, కిసోర్, చిట్టి, కిసోర్ స్వామి, అయ్యప్పలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యను ఆహ్వానించిన అయ్యప్ప సేవాసమితి....

ములుగు మాజీ ఎమ్మెల్యే నూతన సంవత్సరంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప పూజాకార్యక్రమంలో ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వీర య్యను కండువా కప్పి సాదరంగా పూజా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం చేయడం చాల మంచిదని ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలఅధ్యక్షు మాదరి రామయ్య, వావిలాల చినఎల్లయ్య, చిప్ప అశోక్, ఎండి. వలీ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జయశంకర్ సార్ ఆశయాలను సాగించాలి

భూపాలపల్లి జనవరి 1 మనంన్యూస్: ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ ఆచార్య జయశంకర సార్ ఆశయాలను కొనసాగించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి సోమవారం నాడు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్ పోరాట పటిమ స్ఫూర్తితో వైఎస్సార్ సీపీ జిల్లాలో ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు. ప్రజల కష్టల్లో ఎప్పుడు



జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కిషన్

పాలుపంచుకుంటూ ఉద్యమాల ద్వారా ప్రజల కష్టాలను , ఇబ్బందులను తొలగించి ప్రజలకు న్యాయం జరిగేలా ముందుంటామని అన్నారు. జిల్లాలో పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తామని అన్నారు. టీఆరెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం నిరుద్యోగ యువత పక్షాన వారితో కలసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. నూతన సంవత్సరంలో కర్షకులు, కార్మికులు నిరుద్యోగులు విద్యార్థి, యువత సుఖశాంతులతో ఉండాలని అన్నారు. త్వరలోనే జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తామని , ప్రజలు, యువత రాష్ట్ర ప్రభుత్వ పాలన పై అసంతృప్తితో ఉన్నారని వారిని ఏకతాటిపైకి తీసుకుని వచ్చి ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, బాలు, సంపత్, నరేష్, రాజేందర్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌ను అభినందనలు తెలిపిన వీఆర్ఓలు

గూడూరు,మనంన్యూస్ : గెజిటెడ్ తహశీల్దార్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైనా గూడూరు తహశీల్దార్ ఎంప రాజును సోమవారం కార్యాలయంలో సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అబినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తనకు ఏ పదవులు వచ్చిన సిబ్బందితో తానూ పని చేసే చోట ప్రజల సహకారాలతోనే సాధ్యమయ్యాయని ఎన్ని పదవులువ చ్చిన ఎదిగిన కొద్ది ఒదిగి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందించుటకు భూప్రక్షాలనలో బాగంగా రికార్డుల సమీకరణలో సిబ్బంది ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అందరం మరింత కష్టపడి ప్రభుత్వం ఇచ్చిన ఏ కార్యక్రమాన్నైన ప్రజలకు అందించటంలో ముందు వరుసలో ఉండి జిల్లా పేరు ను నిలబెడుతామన్నారు. తమ సిబ్బంది అటెండర్లతో సహా గౌరవించటంతో వారందరికి, కుటుంబ సభ్యులకు గెలుపునందించే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకన్న, ఆర్ఐ సూరయ్య, వీఆర్ఓ మహేందర్, విజేందర్, సుధాకర్, శోభన్, ర వీందర్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

- 200 మందికి షుగర్‌పరీక్షలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్(దంతాలపల్లి),మనంన్యూస్: లయన్స్‌క్లబ్ దంతాలపల్లి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పేదలకు దుప్పట్లను పంపిణి చేశారు. అదేవిధంగా 200 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి పాల్గొని షుగర్‌వ్యాధి రాకుండా ప్రతి ఒక్కరు జీవన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ పి.సంపత్‌రెడ్డి పాల్గొని క్లబ్ సేవలను కొనియాడారు. ప్రెసిడెంట్ టి.మహిపాల్‌రెడ్డి, డాక్టర్ అక్షయ్‌కుమార్, జడ్‌సీ యాకాంతంగౌడ్, అశోక్, రమేష్, రాము, బి.శ్రీను, హరిప్రసాద్, ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, సతీష్, రమేష్‌రెడ్డి, రాకేష్, దామోదర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



జయశంకర్

కలెక్టర్ కు నూతను సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్లు



ములుగు రూరల్, జనవరి 1 మనం న్యూస్ : ములుగు డివిజన్ లోని తహసీల్దార్ నూతన సంవత్సరం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ 2017 ముగించుకుని నూతనంగా 2018 సంవత్సరం ప్రారంభానికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ముల్కనూరి శ్రీనివాస్, రమ, నియోజక వర్గంలోని తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిపోటీలకు విద్యార్థుల ఎంపిక

నెల్లికుదురు,జనవరి01,మనంన్యూస్: ఈనెల 24నమానుకోటలో నిర్వహించిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో జి.సమ్మక్క, డి.మౌనికజెడ్‌పిఎస్ఎస్ చిన్నముప్పారం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనభరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, పిఇటి కమల్ కిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 4వ తేది వరకు ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారన్నారు.

భద్రత చర్యల్లో పాల్గొన్న ఎస్పీ కోటిరెడ్డి



మహబూబాబాద్ క్రైం/నెహ్రూసెంటర్ మనంన్యూస్: ఆదివారం రాత్రి డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో బాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మగూడి వద్ద డ్రంక్‌అండ్‌డ్రైవ్ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎవరు కూడా మద్యం సేవించి త్రిపుల్‌డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలకు గురి కావద్దని గత రెండుమూడు రోజుల నుండి ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలు తొర్రూర్, మరిపెడ, గూడూరు, డోర్నకల్ మహబూబాబాద్ టౌన్‌లలో ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలో 4 సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలో 33, తొర్రూర్‌లో 10 కేసులు డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేష్‌కుమార్ , ఏఆర్ డీఎస్పీ రాంచంద్రు, సీఐ జబ్బార్, తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో పని చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు. పోలీసులకు పూర్తిగా సహకరిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో నూతన ఒరవడితో ముందుకు వెళ్ళాలని అధికారులకు సూచించారు.

రైతు బాంధవుడు కేసీఆర్


కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్:రైతు సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బాంధవుడు అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వోలం చంద్రమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు జనవరి 1వ తేది నుండి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కేంద్రంలో పట్టణ కమిటి అద్యక్షులు ముత్యాల శివకుమార్‌తో పాటు కేసముద్రం విలేజి గ్రామ శాఖ అద్యక్షుడుకొల్లూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చంద్రమోహన్ మాట్లాడుతూ గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొత్తం చీకటిమయం అవుతుందని అన్నారని , నేడు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ దేశంలోని వివిద రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు.రైతు కో ఆర్డినేటర్ జాటోత్ హరీష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే విద్యుత్ తీగలపై దుస్తులు ఆరేసు కోవాల్సి వస్తుంది అన్నారని, నేడు దేశానికే బట్టలు తయారు చేసే పరిశ్రమ మన వరంగల్ జిల్లాలో నెలకొల్పుతున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రతి ఎక్షాలు తెలంగాణ అభివృద్ధి కోసం సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ దామెరకొండ ప్రవీణ్, మండల కో ఆప్షన్ సభ్యులు నజీర్ అహ్మ ద్, మండల మాజీ అద్యక్షులు మోడెం రవీ ందర్ గౌడ్, గుంజపొడుగు కొమ్మన్న, మండల ఆర్గ నైజింగ్ సెక్రెటరీ నల్ల కిరణ్ కుమార్, వూరుగొండ శ్రీరాములు,ఆగె శ్రీనివాస్, రేనుకుంట్ల సుదాకర్,తరాల వెంకన్న, తోట సుదాకర్,సంకు శ్రీనివాస్ రెడ్డి,ఎస్.చంటి, కె.సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్:తెలంగాణ రాష్ట్రంలో జనవరి 1వ తేది నుండి రైతులకు వ్యవసాయానికి నిరంతర ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రుణపడి ఉన్నామని కేసముద్రం స్టేషన్‌కు చెందిన రైతు జాటోత్ హరీష్ నాయక్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో వ్యవసాయానికి ఏడు,ఎనిమిది గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడంతో పంటలు ఎండిపోయి ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. రాత్రి సమయాలలో విద్యుత్ సరఫరా చేయడంతో చీకట్లో ఎంతో మంది రైతులు విద్యుద్ఘాతానికి గురై మరణించారని అన్నారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి వేరే స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నట్లయితే రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని రైతు హరీష్ నాయక్ తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తనకు ఉన్న ఆరు ఎకరాల భూమిలో గతంలో ఎప్పుడు పంటలు సక్రమంగా పండలేదని,ముఖ్యమంత్రి కెసిఆర్ దయ వల్ల నిరంతర విద్యుత్ సరఫరాతో పంటు సమృద్ధిగా పండి తమ బతుకులు బాగుపడుతాయని అన్నారు.అన్నదాతల కలలు సాకారం చేస్తున్న కెసిఆర్ రైతుల హృదయాల్లో కలకాలం నిలిచిపోతారని హరీష్ నాయక్ అన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్ :పీపుల్ డెవలప్‌మెంట్ సొసైటీ సర్వీస్ అద్యక్షులు ,ప్రధాన కార్యదర్శి బనిశెట్టి వెంకటేష్, విజయ దంపతుల ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వృద్దులకు దుప్పట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ ,విజయ మాట్లాడుతూ తనకు ఉన్నదాంట్లో ఎంతో కొంత నలుగురికి సహాయం చేయడంలోనే జీవితానికి సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన స్టాండును ప్రారంభించిన ఎస్ఐ


కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్ : కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ద్విచక్రవాహన స్టాండును సోమవారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్టాండు వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వర్‌రావు, గుగులోత్ వీరునాయక్,మోడెం రవీందర్ గౌడ్,రామడుగు వెంకటాచారి,మారం సమ్మిరెడ్డి,గంట దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


పోలీస్ స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడ,మనం న్యూస్ఃనూతన సంవత్సర వేడుకలను మండల వాసులు ఘనంగా జరుపుకొన్నారు.పాత సంవత్సర మదిరాలను వదిలేస్తూ నూతన సంవత్సరానకి స్వాగతం పలికారు.అర్ధారాత్రి 12 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సతీష్ గౌడ్ కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.స్టేషన్ సిబ్బంది తో ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడకుండా నిరంతర నిఘా ఉండాలని సూచించారు.గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు కర్రలతో భారీ మంట పెట్టి నూతన సంవత్సరంను స్వాగతం పలికారు.పలు చెర్చ్‌లలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

24 గంటల కరెంట్ వల్ల భూగర్భ జలాలు అడుగంటుతాయి



ఫోటోరైటప్ 01ః రాయిపెల్లి యాకయ్య, రైతు, పెద్దవంగర. : పెద్దవంగర, మనం న్యూస్ః నేటి నుంచి రైతుల వ్యవసాయానికి తెరాస ప్రభుత్వం 24 గంటల కరెంట్ అందిస్తుంది. ఇది కొతమేరకు ఉపయోగంగా ఉన్నా ఎక్కువ మంది రైతులకు నష్టాన్ని కల్గిస్తుంది. భూగర్భ జలాలు అడుగంటడంతో తక్కువ నీటి సౌకర్యం ఉన్నటువంటి బోరుబావులు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. 24 గంటలు బోరుమోటార్ ఆన్‌లో ఉండటం వలన మోటార్ శక్తిసామర్థ్యాలు పూర్తిగా దెబ్బతింటాయి. మోటార్ తొందరగా మరమ్మతుకు గురికావడంతో రైతులకు పెట్టిబడితో పాటుగా మోటార్ మరమ్మతుల ఖర్చు అధనం కానుంది. బావులల్లో ఊటనీరు ఊరటానికి అవకాశాలు తగ్గుతాయి. బోర్లు ఎక్కువగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీనితో భూమి పొరలకు తూట్లు పడటం వలన భూ కంపాలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. 9 గంటల కరెంట్ ద్వారానే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

మహబూబాబాద్

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటి ఎన్నిక

కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్: మండలంలోని నారాయణపురం గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అద్యక్షునిగా టి.రవీంద్రాచారి, కార్యదర్శిగా పి.రాజ్‌కుమార్,కోశాదికారిగా జి.బిచ్చును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేష్, పరమేష్ సురేష్ ,శ్రీను,మధు,ఉపేందర్, యాకూబ్,సంతోష్ ,గ ణేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటిల నిర్వహణ

కురవి,మనంన్యూస్ : మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి ,చెందిన బొడ్డుపల్లి మహేష్ గాయత్రి దంపతుల ఎకైక కుమారుడు భరణి గత సంవత్సరం ట్రాక్టర్ ప్రమాధంలో మరణించిన సంగతి విధితమే.ఆయన జ్ఞాపకార్ధంగా కుటుంబ సబ్యులు ఈ నెల 11,12,13 తేదీలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మహబూబాబాద్ మండలంలోని మాధవపురం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల వారు ఈ నెల 10వ తేదీ లోపు ఆటల నిర్వహకులను సంప్రదించాల్సిందిగా తెలిపారు.పోటిల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.8,016 లతో పాటు షీల్డు,ద్వితీయా బహుమతి రూ.6,016 రూపాయలు,తృతియా బహుమతి రూ.5,016లు,చతుర్ధి బహుమతి రూ.4,016లతో పాటు షీల్డులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

24 గంటల విద్యుత్ పై రైతులు హర్షం

డోర్నకల్,మనంన్యూస్: వ్యవసాయ దారులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫర వాగ్దానం సోమవారం నుండి అమలులోకి రావటం టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గొర్ల సత్తిరెడ్డి జడ్పీటీసీ స్వరూపకోటిలింగం అన్నారు. ఇలాంటి భృహత్తర అవకాశం తెలంగాణలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో అమలు జరగటం లేదన్నారు. ఇలాంటి ఘనత సాధించిన కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. విద్యుత్‌పాటు వ్యవసాయ పెట్టబడులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పరంగా సహయం అందిస్తున్న కేసీఆర్‌కు రైతులు రుణపడి ఉంటారనితెలిపారు.

ప్రతి మనిషీ ప్రజాసేవ చేయాలి

డోర్నకల్,మనంన్యూస్ : ప్రతి మనిషీ తానూ సంపాదించిన దానిలో కొంత ప్రజాసేవాలకు అందించాలని, ప్రజలకు నిస్వార్ధ సేవ అందించేందుకు లయన్స్‌క్లబ్ మంచి పేరుప్రతిష్టాలను గడించిందని క్లబ్ అధ్యక్షులు అప్పరావు అన్నారు. ప్రతి మనిషీ తన సంపాదన కోసం నచ్చిన విధంగా ప్రయత్నిస్తుంటాడు. సంపాదించిన దానిలో కొంతమేరకు నీరుపేదలకు తోడ్పాటు అందించగలిగితే బాగుందని అన్నారు.

వన సంరక్షణ కోసం అటవీశాఖ కృషి



డోర్నకల్,మనంన్యూస్ : హరితహారం పథకం కింద రోడ్ల వెంట నాటిన మొక్కల పెంపుదలకు అటవీశాఖ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న దిజ ఉయ్యాలవాడ ఎక్స్‌రోడ్ నుండి ముల్కలపల్లి వరకు రోడ్ల వెంట నాటిన 3 మొక్కలకు సంరక్షించుకునేందుకు ట్యాంక్‌ద్వారా మొక్కమొక్కను నీటి సౌకర్యం కల్పిస్తున్నారు. దాంతో మొక్కల పెరుగుదలకు కూలీలతో మొక్కల పాదులయందు అడుగుమందులను చల్లిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యావేక్షణ జరిపిస్తున్నట్లు రేంజర్ సత్తయ్య తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు



డోర్నకల్,మనంన్యూస్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్లో సోమవారం ఆనం దోత్సహాలు వెల్లివిరి శాయి. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ పోలీస్ సిబ్బందితో కలిసి సీఐ ఏ.రాజయ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ నూతన సంవత్సరంలో అందరికి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కేక్ కట్ చేసిన అనంతరం హెడ్‌కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన కె.రమేష్,. యూ సారయ్యలను సీఐ అభినందించారు.

మహబూబాబాద్

ఫోటోగ్రాఫర్స్ మండల కమిటి అధ్యక్షుడిగా సంతోష్

నర్సింహులపేట,జనవరి01,మనంన్యూస్ : ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా కొమ్ములవంచ గ్రామానికి చెందిన జాటోత్ సంతోష్ ఎన్నికైయ్యారు.సోమవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన



కార్యవర్గాన్ని ప్రకటించారు.ప్రదాన కార్యదర్శిగా బానోత్ చంటి, ఉపాధ్యాక్షుడిగా మల్లేష్, కోశాధికారిగా గుండగాని యాక న్న,గౌరవ అధ్యక్షులుగా కడుదుల రవిందర్, రమేష్, సభ్యులుగా పంజ సుమన్, ఐలపాక ఉపేందర్‌లను ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఫోటోగ్రాఫర్స్ కమిటి మండల అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.మండల కమిటి అధ్యక్షులుగా ఎంపికకు సహకరించిన మండల ఫోటోగ్రాఫర్స్ సభ్యులకు కృతజ్ఞతలు,నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

ఉప్పరిగూడెం చర్చిలో క్యాలెండర్ ఆవిష్కరణ



సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చర్చి ఫాస్టర్

కురవి,మనం న్యూస్ : మండలంలోని ఉప్పరిగూడెం గ్రామంలోని జీసెస్ గ్రేస్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని చర్చి ఫాస్టర్ వంగా జాన్ మార్క్ సోమవారం ప్రత్యేక ప్రార్ధనలు చేసి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖ సంతోషాలతో పాటు, పాడి,పంటలతో కళ కళ లాడుతూ సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో రూతు,పాల్, సంతోషమ్మ, మత్తై,లూథీయా, యోహాన్,నర్సమ్మ, శారోన్,శైని,హర్షిత,రక్షణ తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మహబూబాబాద్ అగ్రికల్చర్ మనం న్యూస్ : కెటిఆర్ కాలనిలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతీదగా టి.ఆర్.యస్ నాయకులు మర్నెని రఘు మాట్లడుతూ మమబూబాబాద్ నియోజక వర్గంలో కె.టి.ఆర్ నగర్‌లో ఉన్న నిరుపేదలకు యసి, ఎస్టీ, బిసి, కులాల వారికి 281,213 సర్వెనం గల పభుత్వ సల్లంలో సంవత్సర కాలంగా గుడెసులు వేసుకోని జీవనం నోనసాగిస్తున్నారని వారందరికి యం.ఎల్.ఏ గారి నాయకత్వంలో 2018 సంవత్సరపు కానుకగా ఇండ్లు నిర్మించుతామని. కాలనిలో ప్రజలకు అవసరమైన సొంత ఇంటి కలనుమరియు కాలనికి మౌళిక వసతులు కల్పిస్తామని తన వంతు సహాయ'సహకారాలు అందిస్తానని అన్నారు. అదే విదంగా యం.ఎల్.ఏ గెలుపు మరోసారి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్. పి.యస్ కార్య. కొండ్రు ఎల్లయ్య. కాలని అధ్యక్షులు డి.వెంకటాచారి,డోలి సుజాత, పులి శ్రీను, సాంబశివరావు,తదితరులు పాల్గోన్నారు.

మార్మోమ్రోగిన అయ్యప్పనామ స్మరణ

మరిపెడ, మనంన్యూస్ : అయ్యప్పస్వాముల ఇరుముడి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాస్థానంలో అయ్యప్పనామస్మరణ మారుమ్రోగింది. 41 రోజుల పాటు భక్తితో పూజలు చేసిన స్వాములు నియమనిష్టలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సోమవారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాస్థానంకు పెద్ద ఎద్దున అయ్యప్పస్వాములు, భక్తులు చేరుకుని అయ్యప్పభజనలను చేశారు. దీంతో దేవాస్థానం అయ్యప్పనామస్మరణలతో మారుమ్రోగింది. అనంతరం అయ్యప్పస్వాములు, శబరిమలైకి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో స్వాములు పరుశరాములు, చంద్రశేఖర్, గుండగాని సుందర్, శ్రీను, రమేష్, గణేష్, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

-మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు సహదేవ్

నర్సింహులపేట్,జనవరి01,మనంన్యూస్ : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆ సంఘం మండల కమిటి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడుతు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.బండప్రకాశ్ నేతృత్వంలోని మత్స్యకారులు ఆర్థికమంత్రి ఈటెల రాజేందర్‌గారిని కలిసి మత్స్యకారుల సమస్యలను వివరించడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారని ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేయాలని,ప్రతి మత్స్యకారునికి ప్రభుత్వం సబ్సిడి ఋణాలు అవ్వాలని అర్హులైన వారందరికి పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రయ్య,మండ వెంకన్న,ఉప్పలయ్య,రావుల ముత్తయ్య, మండసాయిలు, సత్యం,చెన్నయ్య,నర్సయ్య,మత్స్యకారులు పాల్గొన్నారు.

బేటీబచవో బేటీ పడవో అధ్యక్షులుగా ఓర్సు పద్మవతి నియమకం



మహబూబాబాద్ అగ్రికల్చర్ మనం న్యూస్ : పార్టిలో కిలక పాత్ర వహిస్తూ పార్టి బలోపేతానికి పని చేసినందుకు గాను అమెకు పదవి ఇచ్చినట్లు బి.జె.పి జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఓర్సు పద్మావతి మాట్లడుతూ తమపై నమ్మకముతో ఇంత పెద్ద భాద్యతను అప్పగించినందుకు జిల్లా బాద్యులు సతయ్య గార్కి,ప్రదాన కార్యదర్శి బాదరబోయిన రాఘవులుకు, మరియు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మన్న స్మారక క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ నెహ్రు సెంటర్ మనం న్యూస్ : అమరజీవి ధర్మన్న ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికై అనేకపోరాటలు చేసారు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు.ధర్మన్నస్మారక ట్రస్టు ఆధ్వర్యంలో దర్మన్న సార్మక 2018 సంవత్సర క్యాలెండర్‌ని ముఖ్య అతిధిగా పాల్గోని కాలెండరుని రూపోదించారు.ఈ సందర్బంగా అయన మాట్లడుతూ ఆయన పోరాట స్ఫూర్తి చివారి శ్వాస వరకు ప్ర.అలకు అండగా నిలబడిన విదానం చిరస్మరణీయమని ఆయన అశయ సాధనకు కృషి చేయలని అన్నారు.ట్రస్టు ఆధ్వర్యంలో వివిద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ పట్టన కార్యదర్శి పెరుస కుమార్, నవిన్, దాస్యం రామ్మూర్తి,పాతిమా,రమేష్, విజయ్, రవి, పాంబలక్ష్మి, వేణు, తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మరిపెడ,మనంన్యూస్ : నూతన సంవత్సరపు వేడుకలను యువకులు, ప్రజలు ఘనంగా మండలంలో నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని రామాలయం, శివాలయం, అయ్యప్ప, సాయిబాబా దేవాస్థానాలతో పాటు మండలంలోని అన్ని దేవాస్థానాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో యువకులు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి ఆనందోత్సాహల మధ్య నూతన సంవత్సరానికి వెల్‌కమ్‌పలికారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కొత్త సంవత్సరంలో అన్ని శుభాలే జరుగాలని కోరారు.

24 గంటల విద్యుత్ పై రైతు ఆనందం



మహబూబాబాద్ నెహ్రు సెంటర్ మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి 24 గంటల కరెంటు ఇస్తునందుకు శనిగపురం రైతులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రైతు మోహన్ మాట్లడుతూ వ్యవసాయంలో కరెంటు అవసరం ముఖ్యమని అది లేక పోతే ఏ పని సాగదని గతంలో రైతులు రాత్రి వేళలో కరెంటు కోసం ఇబ్బందులు పడేవారు.ఈరోజు నుండి కరెంటును పగలు వాడుకునే వీదంగా 24 గంటల కరెంటును బావులలో నిటి ఊటను బట్టి సమయ అనుకలంగా పగలు వాడుకోవచ్చును.గతంలో రాత్రివేళలో బావుల దగ్గరకి వేళ్ళి కరెంటు షాకులకు గురి అయ్యి రైతులు అనేక మంది చనిపోయోవారు. ఈ రోజు నుండి పగలువాడుకోవచ్చు అలాంటి ఇబ్బందులు ఉండవు.కావున సి.యం కెసిఆర్‌కు రైతుల పక్షన కృతజ్ఞతలు తెలిపారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



జెండావిష్కరిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

డోర్నకల్,మనంన్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని వెన్నారం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి స్వీట్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రాయల భూషయ్య, కార్యదర్శి కండెం బిక్షం, మండల నాయకులు మట్ట శ్రీను, మల్లయ్య, వనం రమేష్, సహాయ కార్యదర్శులు ఉపేందర్, అంబటి రవీందర్, వీరేందర్, బాబు, రామయ్య, రాయల బాబు, సైదులు, బోయినపల్లి వెంకన్న, చింతల వెంకన్న, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నగూడూరు మండలంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

చిన్నగూడూరు,జనవరి01,మనంన్యూస్ : మండలంలో చిన్నగూడూరు, జయ్యారం,గుండంరాజుపల్లి, ఉగ్గంపల్లి, విస్సంపల్లి గ్రామాల్లో యువత నూతనోత్సాహంలో కొత్తసంవత్సరాన్ని ఘనంగా స్వాగతం పలికారు కొత్త సంవత్సరం మొదలవడంతో అందరిలోనూ ఒరకమైన జోష్ నిండిపోయింది కొత్త ఉత్సాహం ఉరకలేసింది.గడిచిన ఏడాదికి గుడ్‌బై చెప్పి కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.ఒకరినొకరు గ్రీటింగ్స్ ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలిపుకున్నారు.సెల్‌ఫోన్లలో ఫేస్‌బుక్,వాట్సప్‌ల సోషల్ మీడియాలో ఒకరికోకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ సందడి చేశారు. ఉదయాన్నే ఆరుబైట ఇంటి ముందు కల్లాపు చల్లి రంగు రంగుల ముగ్గులతో, కలర్లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి ఇంటి ముందు భవన్న గంతు లేసి భక్తుల ను ఆనందిప జేసాడు.



ముగ్గులలో రంగులు నింపుతున్న చిన్నారులు

మహి ళలు కొత్త ఏడాది శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని కొత్తఏడాది కన్న కలలు నిజం కావాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చిన్నగూడూరు రామాల యంలో,గంగమ్మ ఆలయంలో,ప్రజలు పూజలు నిర్వహించడానికి బారులుతీరారు.

పోలీసుల పనితీరు బాగుంది

ఇదే స్ఫూర్తిని మేడారం జాతరలో చూపాలి　　ఎస్పీ ఆర్ భాస్కరన్

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మనంన్యూస్: జిల్లాలోని పోలీసుల పనితీరు బాగుందని ఎస్పీ ఆర్ భాస్కరన్ కితాబునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నూతన సంవత్సర వేడుకలను పోలీసు అధికారుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కేక్ కట్ చేసి జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బందికి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో జిల్లా పోలీసుల పనితీరు చాలా బాగుందని అదే స్ఫూర్తితో ఈ నెల 31 నుండి మేడారంలో జరిగే మహాజాతరను విజయవంతం చేయటంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి పోలీసు నిబద్దత, సమర్థతతో విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే జిల్లాలోని యువక కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలు, ఆశయాలు ఆలోచనలతో ముదుకు సాగాలని అన్నారు.

ఈ వేడుకల్లో అడిషనల్ ఎస్పీ రాజమహేం ద్రనాయక్, ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే, డీఎస్పీలు రాఘవేందర్‌రెడ్డి, కేఆర్‌కే ప్రసాద్, డీపీఓ సూపరిండెంట్‌లు యుగెందర్, శ్రీనివాస్‌లతో పాటు జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఆర్ఎస్సైలు, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సహకారం మరవలేనిది

- మహబూబాబాద్‌లో పని చేయటం సంతోషంగా ఉంది
- జిల్లా వ్యాప్తంగా 43 డ్రంక్‌ఆండ్ డ్రైవ్ కేసులు
- జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మహబూబాబాద్, మనం న్యూస్, జనవరి1: మహబూబాబాద్ జిల్లా ప్రజలు పోలీసులకు ఇస్తున్న సహకారం మరవలేనిదని, ఈ జిల్లాలలో ఎస్పీగా విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం నూతన ఒరవడితో ముందు వెళ్లాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు నిర్వహించిన డ్రంక్ ఆండ్ డ్రైవ్‌లో జిల్లా వ్యాప్తంగా 43 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.అనంతరం మహబూబాబాద్ జిల్లాలో పని చేసి బదిలీపై వరంగల్ కమిషనరేట్‌కు వెళ్తున్న ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజు, సీసీఎస్ సిఐ నాగేశ్వరరావులను ఎస్పీ శాలువతో పాటు మెమోంటోలతో వారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్రిషనల్ ఎస్పీ గిరిధర్, డిఎస్పీలు నరేష్, రాజరత్నం, ఏఆర్‌డిఎస్పీ రామ్‌చందర్, జనార్ధన్, సీఐలు,ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ　　మానుకోటకు చేరిన ఉద్యోగాల సాధన పోరాట యాత్ర



మహబూబాబాద్ ఎడ్యుకేషన్,మనంన్యూస్ : ప్రభుత్వ రంగాల్లో ఉన్న ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సాధన పోరాట యాత్ర చేపట్టిన బస్సుయాత్ర సోమవారం మానుకోటకు చేరుకోగా యాత్రకు సంఘాలు ర్యాలీగా ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చింతకుంట్ల యాకాంబ్రం అధ్యక్షతన జరిగిన సభలో శివరామకృష్ణ మాట్లాడుతూ డిసెంబర్ 27వ తేదీన విద్యార్థి. యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభమై కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలతో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్ హామీలను విస్మరించారని అన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వం నాణ్యమైన ఉచిత కోచింగ్‌ను ఇవ్వాలని, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని డిమాండ్ చేశారు. తృహత్య పాలైన యువకుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అందరికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా లక్ష ఉద్యోగాలు ఉన్నప్పటికి ప్రభుత్వం తప్పుడు లెక్కలను చూపుతుందని ఆరోపించారు. ఇప్పటికైన విద్యార్థి నిరుద్యోగ యువకులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెలిమెల్ల భానుప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి సందీప్, పీడీఎస్‌యూ నాయకులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాలెపాక వెంకన్న, సహాయ కార్యదర్శి వెలుగు శ్రావణ్, టీవీవీ జిల్లా అధ్యక్షులు చందూలాల్, లక్ష్మణ, కిరణ్, శాంతికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మగౌరవాన్ని పెంచేలా పద్మావతి రంగోలీ

పరకాల , జనవరి 01, మనంన్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఎల్లంకి శోభారాని తమ ఇంటిముందు ఫిల్మ్‌మేకర్ పద్మావతి చిత్రపటాన్ని రంగోళీగా మార్చి ముగ్గురూపంలో చిత్రీకరించిన దృష్యం ప్రజలను పంచాయితీ చైర్మన్ రాజభద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సారంగపాణిలను ఆకర్శించే విధంగా ముగ్గువేయడం విశేషతను చేటుచేసుకుంది. ఈ ముగ్గులో పద్మావతి చిత్రంతో పాటు మహిళా ఆత్మగౌరవాన్ని, పెంచే విధంగా ఒక రాణి ప్రార్థిస్తున్నట్లు డిజైన్‌గా చేసి ముగ్గువేయడం ఎంతో గొప్ప విషయమని పాదచారులు పలువురు నాయకులు ఈ సందర్భంగా శోభా రాణిని అభినందించారు.

